నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

నిజామాబాద్-కామారెడ్డి

మంగళవారం | ఫిబ్రవరి 06, 2024 | www.navatelangana.com

రాష్ట్రగీతంగా ఆమోదం.. హర్షదాయకం

- తెరవే జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్

నవతెలంగాణ-కామారెడ్డి

తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన జయ జయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రభుత్వం ఆమోదించడం యావత్ తెలంగాణ ప్రజలు జేజేలు పలికే సందర్భమని తెలంగాణ రచయితల వేదిక తెరవే జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్ అన్నారు. తెలంగాణ రచయితల వేదిక సభల్లో మొదటిసారిగా ఈ గీతాన్ని తెలంగాణ సాధించుకున్న తర్వాత రాష్ట్ర గీతంగా పాడుకుంటామని ప్రకటన చేసింది తెలంగాణ రచయితల వేదిక అన్నారు. తెరవే సభల్లో చేసిన ప్రకటన ఇన్ని సంవత్సరాలకు ఫలించడం ఆనందదాయకమని అన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ప్రవేశ పరీక్షలు

- గురుకులాల ఆర్‌సిఒకే అలివేలు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా గురుకులాల్లో ప్రవేశాలకు నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్టు ఆర్‌సిఓకే అలివేలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ రీజియన్ పరిధిలో 20 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారని తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో 08 పరీక్ష కేంద్రాలు కామారెడ్డి జిల్లాలో 06 పరీక్ష కేంద్రాలు నిర్మల్ జిల్లాలో 06 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో 4,469 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 4,279 మంది హాజరైయ్యారని, నిర్మల్ జిల్లాలో 2,656 మందికి గాను 2,562 మంది విద్యార్థుల ప్రవేశ పరీక్షకు హాజరైనట్టు తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో రీజియన్ పరిధిలో హాజరు శాతం 94.7 నమోదు అయింది.

ఎన్ఎస్ఎఫ్ పునరుద్ధరణపై
చిగురిస్తున్న ఆశలు



బోధన్‌లోని నిజాం షుగర్ ఫ్యాక్టరీ

- బోధన్ షుగర్ ఫ్యాక్టరీ త్వరలో తీపిని పంచేనా..?
- పునరుద్ధరణపై నివేదిక ఇవ్వాలని సీఎం ఆదేశం
- ఇప్పటికే ప్రత్యేక కమిటీ ఏర్పాటుచేసి వివరాలు సేకరిస్తున్నట్టు వెల్లడి
- కార్మిక వర్గాల్లో ప్రభుత్వ నిర్ణయంపై హర్షం
- వేతన బకాయిలు చెల్లించి ఆదుకోవాలని వేడుకోలు
- లోక్‌సభ ఎన్నికల స్టంట్ అంటూ పలువురి అనుమానాలు
- గతంలో రెండుసార్లు కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది : కార్మిక సంఘాల నాయకుల ప్రశ్న

నవతెలంగాణ-బోధన్

రాష్ట్రంలో నిజాంకాలంలో ఏర్పాటు చేసి మూతపడ్డ షుగర్ ఫ్యాక్టరీలను పునరుద్ధరణపై వీలైనంత త్వరగా సమగ్ర నివేదిక ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ ప్రకటన పట్ల బోధన్‌లోని ఎన్ఎస్ఎఫ్ కార్మికులు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే లోక్‌సభ ఎన్నికల వేళ.. ఓట్ల కోసం కమిటీలతో కాలయాపన చేస్తారా.. లేకుంటే పునరుద్ధరించి కార్మికుల, రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తారా అని కార్మిక సంఘాల నాయకులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గతంలో రెండు సార్లు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఫ్యాక్టరీని తెరిపిస్తానని చెప్పి కమిటీలు వేసి కాలయాపన చేసి మోసం చేసిందని, ఈసారైనా నెరవేర్చేనా అని ప్రశ్నిస్తున్నారు.

1937లో ఏడవ నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ పాలనలో బోధన్ శక్కర్ నగర్ లో నిజాం షుగర్స్ లిమిటెడ్ పేరుతో ఫ్యాక్టరీని నెలకొల్పారు. ఇది ఆసియా ఖండంలోని పేరుగాంచిన బోధన్ నిజాం షుగర్ ఫ్యాక్టరీ. వేల మంది కార్మికులకు, చెరుకు రైతులకు ఎన్నో తీపి గుర్తులు పంచింది. ఈ ఫ్యాక్టరీ నడుస్తున్న కాలంలో ఎందరో ఉపాధి పొందారు. అలాగే బోధన్ పట్టణం నిత్యం రైతులు, కార్మికులతో కళకళలాడింది. గ్రామాలలో చేతికి వచ్చిన చెరుకు పంట తరలిస్తూ గిరిజనులు కుటుంబాలతో సహా తరలివచ్చి ఉపాధి పొందారు. దశాబ్దాలుగా రైతులకు, కార్మికులకు పరోక్షంగా ప్రత్యక్షంగా ఈ ఫ్యాక్టరీ ఉపాధి కల్పించింది. చెరుకు రైతులు ఆర్థికంగా బలపడేలా చేసింది. కానీ పాలకుల స్వార్థ ప్రయోజనాలతో గత కొన్ని సంవత్సరాల నుండి ఫ్యాక్టరీ లే ఆఫ్ అయి మూతబడింది. 1990 తర్వాత ఫ్యాక్టరీ లాభాల నుండి నష్టాలలో వెళ్ళింది. అయితే 2002 సంవత్సరంలో ఉమ్మడి రాష్ట్రాల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయంలో ఫ్యాక్టరీకి మంచి రిజల్ట్ తెస్తానని చెప్పి బోధన్, ముత్యంపేట, ముంబాజిపల్లి ఫ్యాక్టరీలను ఆయన ప్రైవేట్ పరం చేశారు. దాంతో ఫ్యాక్టరీ ఎన్‌డీఎస్ఎల్‌గా మారింది. అలాగే 2005 లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత టిడిపి ప్రభుత్వం అన్యాయం చేసిందని చెప్పి సభా సంఘం ఏర్పాటు చేసింది. ఈ సభా సంఘం రిపోర్టు సైతం ఫ్యాక్టరీని నడిపించి కార్మికులను ఉపాధి కల్పించాలని నివేదిక సమర్పించింది. అయినా ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఏమి చేయలేదు. మళ్లీ 2009లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా ప్రైవేట్ యాజమాన్యంతో కుమ్మక్కై ఫ్యాక్టరీ సంగతి పక్కన పడేసింది.



శిథిలావస్థకు చేరిన చెరుకు అభివృద్ధి విభాగపు కార్యాలయం

అనంతరం 2014లో టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 100 రోజులలో ఫ్యాక్టరీని తెరిపిస్తామని చెప్పి కార్మికులను, రైతులను మోసం చేసింది. ఎన్నికలలో రాజకీయ పార్టీల ప్రధాన అస్త్రంగా ఎన్ఎస్ఎఫ్ ఫ్యాక్టరీ అయింది. సీఎం కేసీఆర్ హయంలో క్రషింగ్ జరగకుండా మూసేశారు. అనంతరం సంవత్సరం కాలంలో లేఆఫ్ ప్రకటించారు. ఫ్యాక్టరీ మూతపడడంతో చెరుకు సాగు విస్తీర్ణం తగ్గిపోయింది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి ఫ్యాక్టరీ పునరుద్ధరణకు కార్యచరణ ప్రకటించడంతో కార్మికుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. రెండు నెలల్లో ప్రారంభానికి క్షేత్రస్థాయిలో స్థితిగతులు పరిశీలించి సమగ్ర నివేదిక ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. దాంతో కార్మికులు ఫ్యాక్టరీకి గత వైభవం కోసం ఎదురుచూస్తున్నారు.

గత ప్రభుత్వాల తీరుతో ఎన్నో అవస్థలు

గత ప్రభుత్వాల స్వార్థ ప్రయోజనాలతో ఫ్యాక్టరీ మూతపడడంతో కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారు. ఉపాధి కోల్పోవడంతో కార్మికులు తీవ్ర మనోవేదన గురై అనారోగ్యం పాలై కుటుంబాలు గడవక కొంతమంది మృతి చెందారు. మరి కొంతమంది గత ప్రభుత్వాలకు కార్మికులు ఎన్నోసార్లు విన్నవించిన ప్రభుత్వాలు పట్టించుకోలే. తెలంగాణ రాష్ట్రం వస్తే ఫ్యాక్టరీని పున్ణ ప్రారంభిస్తామని పూర్వ వైభవం తీసుకొస్తామని కేసీఆర్ ప్రభుత్వం ఎన్నోసార్లు ప్రకటించినా ఎలాంటి అతిగతి లేకుండా పోయింది. తెలంగాణ రాష్ట్రంలో తమ బతుకులు బాగుపడతాయని ఆశించిన కార్మికులకు, చెరుకు రైతులకు చివరికి నిరాశ మిగిలింది. దాంతో రాజకీయ పార్టీలపై కార్మికులకు అసలు నమ్మకం లేకుండా పోయింది.

రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చనా..

ఈ క్రమంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీకి అనుగుణంగా ఫ్యాక్టరీ పునరుద్ధరణకు కార్యచరణ రూపొందించింది. అందులో భాగంగా మంత్రివర్గ సమావేశంలో ప్రత్యేక కమిటీని నియమించింది. అలాగే రాష్ట్రంలో మూతపడిన నిజాం చక్కెర కర్మాగారాల పునరుద్ధరణకు వీలైనంత త్వరలో సమగ్ర నివేదికను తయారుచేసి అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేబినేట్ సబ్ కమిటీకి సూచించారు.ఆదివారం సచివాలయంలో కమిటీ సమావేశంలో చక్కెర కర్మాగారాల పునరుద్ధరణ కమిటీ చైర్మన్, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో పాటు మంత్రులు దామోదర రాజనరసింహ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, రోహిత్‌రావు, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు. బోధన్, ముత్యంపేటలో మూతపడిన నిజాం షుగర్ ఫ్యాక్టరీలకు సంబంధించిన పాత బకాయిలు, ఆర్థిక ఇబ్బందులపై విశ్లేషించారు. ఆయా రాష్ట్రాల్లో చెరుకు రైతుల అవసరాలు, ప్రస్తుతం వారు పడుతున్న సాధక బాధకాలపై సమగ్రంగా చర్చించారు. మూతపడిన ఫ్యాక్టరీలను తెరిపించేందుకు ఏం చేయాలి? ఎలాంటి మార్గాలను అనుసరించాలో చర్చించి తగు సలహాలు, సూచనలు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి కమిటీకి సూచించారు. నిర్ణీత గడువు పెట్టుకొని నివేదిక తయారుచేయాలని, నివేదిక ఆధారంగా మరోసారి సమావేశమవుదామని కమిటీ సభ్యులతో సీఎం పేర్కొన్నారు. అయితే రెండు నెలల్లో ఫ్యాక్టరీ పునరుద్ధరణకు ఏ విధంగా సాధ్యమని కొంతమంది కార్మికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇది లోక్ సభ ఎన్నికల్లో భాగంగా మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న నాటకమని వారు సందేహాలను వ్యక్తం చేశారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ ఇలాగే ఫ్యాక్టరీని పునరుద్ధరిస్తామని హామీలు ఇచ్చి కార్మికులను మోసం చేసిందని, ఇప్పుడు మళ్లీ అదే హామీ ఇచ్చిందని తాము ఎలా నమ్మాలని పలువురు సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా ఫ్యాక్టరీపై ప్రకటనతో కొంతమంది కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బోధన్ నిజాం షుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వం పునరుద్ధరించడానికి కార్యాచరణ రూపొందించడం అలాగే ప్రత్యేక కమిటీని నియమించడంతో నిజాం షుగర్ ఫ్యాక్టరీ కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పది సంవత్సరాలుగా ఫ్యాక్టరీ మూతపడడంతో తాము ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డామని తమ పరిస్థితి ఘోరంగా తయారైందని ఆవేదన చెందుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఫ్యాక్టరీ తెరుస్తారని కార్మికులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కానీ ఎలాంటి చర్యలు తీసుకోలేక పోయింది. ఫ్యాక్టరీ తెరిపిస్తే వేల మంది నిరుద్యోగులకు ఉపాధి దొరుకుతుంది. గ్రామాలు చెరుకు పంటతో కళకళలాడుతాయి. ప్రభుత్వం నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ పై కార్యచరణ ప్రకటించడంతో కార్మికులు ఫ్యాక్టరీ వద్దకు చేరుకుని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

లోక్‌సభ ఎన్నికల కోసమే కార్మికులను మభ్యపెడుతున్నారు

కుమారస్వామి. సిఐటియు నాయకులు



బోధన్ నిజాం షుగర్ ఫ్యాక్టరీలను పున్ణప్రారంభించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి కమిటీలు వేసి కార్మికులను మభ్యపెడుతుంది. ఇది త్వరలో జరిగే లోక్ సభ ఎన్నికల కోసమే. గతంలో రెండుసార్లు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నిజం సుగర్ ఫ్యాక్టరీ తెరిపించడానికి సభా సంఘం వేసిన ఆ సభా సంఘం నివేదిక బుట్ట శాఖలు చేసింది. నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా ఫ్యాక్టరీ తెరిపిస్తామని చెబుతూ లోక్ సభ ఎన్నికల్లో తన స్వార్థం కోసం కార్మికులను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఫ్యాక్టరీని ప్రారంభిస్తే కార్మికులకు, రైతులకు ప్రయోజనమే కానీ తమను ఎన్నికల కోసం వాడుకోవద్దు.

ప్రభుత్వం నిర్ణయంపై ఆశతో ఉన్నాం..

రవిశంకర్ గౌడ్ మజ్దూర్ సభ యూనియన్ నాయకులు.



బోధన్ షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడంపై కార్మికులు ఆశతో ఉన్నాం. ప్రభుత్వం ఇప్పటికైనా ఫ్యాక్టరీని ప్రారంభించాలి. గత ప్రభుత్వాల హాయంలో తాము తీవ్రంగా నష్టపోయాము. ఆర్థికంగా చితికిపోయాం. అలాంటి పరిస్థితులు మళ్ళీ రాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్యాక్టరీని తెరిపించి కార్మికులను ఆదుకోవాలి. అలాగే సంవత్సరాల తరబడి ఉన్న బకాయి వేతనాలను చెల్లించి ఆదుకోవాలి.

దేశవ్యాప్త సమ్మె పోస్టర్ ఆవిష్కరణ



దేశవ్యాప్త సమ్మె వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

నవతెలంగాణ-జుక్కల్

ఈ నెల 16న తలపెట్టిన దేశ వ్యాప్త సమ్మె గ్రామీణ బంద్ వాల్‌పోస్టర్‌ను సీఐటీయూ నాయకులు ఆవిష్కరించారు. జుక్కల్ మండల కేంద్రంలో ఆశాలు, అంగన్ వాడీలు, మధ్యాహ్న భోజన కార్మికులు, గ్రామ పంచాయతీ కార్మికులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం ప్రజా, కార్మిక రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ సామాన్య ప్రజల కార్మిక కర్షక హక్కులపై దాడి చేస్తుందని మండిపడ్డారు. మాటల్లో జాతీయత అని ఆచరణలో పూర్తిగా విదేశీ జపం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో అన్ని అర్థిక వనరులు సమకూర్చే ప్రభుత్వ రంగాలను దేశంలో కుభేరులైనటువంటి వారికి చౌకగా అమ్మేస్తుందని అన్నారు. కేంద్రం విధానాలను తిప్పికొట్టేందుకు ఈనెల 16వ తేదీన తలపెట్టిన దేశ వ్యాప్త సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో వివిధ రంగాల నాయకులు పాల్గొన్నారు.

ఇజ్రాయిల్‌లో పనిచేయుటకు అభ్యర్థులు కావలెను

- జిల్లా ఉపాధి కల్పన అధికారి

నవతెలంగాణ-కామారెడ్డి

ఇజ్రాయిల్‌లో షట్టరింగ్, కార్పెంటర్స్, సిరామిక్ టైలింగ్, ప్లాస్టరింగ్, ఐరన్ బెండింగ్ లో పనిచేయుటకు ఆసక్తి కలిగి, అనుభవం ఉన్న అభ్యర్థులు ఈ నెల 7 న కలెక్టరేట్ లోని 121 వ నెంబర్ గదిలో ఉపాధి కల్పన అధికారి కార్యాలయం నందు తమ పేరు నమోదు చేసుకోవలసిందిగా జిల్లా ఉపాధి అధికారి మధుసూదన్ రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టి ఓ ఎం సి ఓ ఎం), తెలంగాణా కార్మిక, ఉపాధి శిక్షణ,కర్మాగారాల శాఖ కింద రిజిస్టర్ రిక్రూట్ మెంట్ ఏజెన్సీ ద్వారా ఇజ్రాయిలో ఉద్యోగ నియామకాలకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టిందని ఆయన తెలిపారు. కాగా అభ్యర్థులు 21- 45 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి పదవ తరగతి ఉత్తీర్ణతతో పాటు ఆయా వృత్తులందు కనీసం మూడు సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలని సూచించారు. ఎంపికైన అభ్యర్థులకు ఒక లక్ష 20 వేలా నుండి ఒక లక్ష 38 వేల వరకు జీతం వస్తుందని తెలిపారు. వివరాలకు www.tomcom.telangana.gov.in వెబ్ సైట్ ను లేదా 9985483931/8247838789/7893566493 ఫోన్ నెంబర్లను సంప్రదించవలసినదిగా మధుసూదన్ రావు తెలిపారు.

ప్రజలకు నేరుగా సేవచేసే అవకాశం

- ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాలు చేపట్టాలి
- ప్రత్యేకాధికారులతో కలెక్టర్ జితేశ్ వి పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి



ప్రత్యేకాధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

గ్రామాలలో ప్రజలకు నేరుగా సేవ చేసే గొప్ప అవకాశం ప్రత్యేకాధికారులకు లభించిందని జిల్లా కలెక్టర్ జితేస్ వి పాటిల్ అన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి గ్రామా లలో నెలకొన్న సమస్యలను గుర్తించి మెరుగైన సౌకర్యాలు కల్పించి ప్రజల ఆదరాభిమానాలు చూరగొనేలా అంకితభావంతో పనిచేయాలని సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో 526 గ్రామ పంచాయతీలకు నూతనంగా నియమించిన ప్రత్యేకాధికారులకు సర్పంచుల విధులు, భాధ్యతలు , పంచాయత్ రాజ్ చట్టం-2018 పై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో ఈ నెల 7 నుండి 14 వరకు ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమాలు (స్పెషల్ శానిటేషన్ డ్రైవ్) చేపడుతున్నామని అందులో ప్రజాప్రతినిధులు, మహిళలు,యువత, ప్రజలను భాగస్వాములను చేస్తూ విజయవంతం చేయాలని కోరారు. ప్రధానంగా గ్రామాలలో పారిశుద్యం, తడి పొడి చెత్త తొలగింపు, మురుగు కాలువల శుభ్రం, పనికిరాని సామాను తొలగింపు, నీరు నిలువ కుండా చూడడం, ప్రతి గడపకు మంచినీటి సౌకర్యం, రోడ్లు శుభ్రం చేయడం, పచ్చదనం, వీధి దీపాల వంటి కనీస సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టి చక్కటి ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వ సంస్థలైన పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు తదితర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ముందుగా గ్రామాలలో పర్యటించి సమస్యలను గుర్తించి గ్రామ సభలో చర్చించి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని అన్నారు. మిషన్ భగీరథ అధికారుల సహకారంతో పైప్ లైన్ ల లీకేజి, అదనపు పైపులైన ఏర్పాటు, నూతన కుళాయి కనెక్షన్లు, మంచినీటి క్లోరినేషన్ వంటివి చేపట్టాలన్నారు. ఈనెల 15న స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో ఆదర్శంగా నిలిచిన ఉత్తమ గ్రామ పంచాయతీలను ఎంపిక చేసి పండుగ వాతావర ణంలో సన్మానించాలని కలెక్టర్లకు సూచించారు. యువత మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారకుండా గ్రామ ప్రగతిలో మమేకం అయ్యేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రత్యేకాధికా రులుగా వివిధ శాఖల అధికారులను నియమించామని, వారికి గ్రామాలలో ఏ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి? ఇంకా మెరుగైన సౌకర్యాలు ఏమి కల్పించాలలో అవగతమవుతుంది అన్నారు. ప్లాస్టిక్ వాడకంవల్ల అనర్థాలపై అవగాహన కలిగించాలన్నారు. వంద శాతం పన్ను వసూలు సాధించే దిశగా కృషి చేయాలని, నిబంధనలకు లోబడి భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. శానిటేషన్ వర్కర్లకు సరిగ్గా జీతాలు అందేలా చూడాలన్నారు. ఎంపిడిఓలు, ఎంపిఓల సహకారంతో 15 వ ఆర్థిక సంఘం కింద ఉపాధి హామీ గుర్తించి పనులు గుర్తించి చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనప్పు కలెక్టర్ మను చౌదరి, జెడ్పి సీఈఓ సాయ గౌడ్, డిపిఓ శ్రీనివాస్, ప్రత్యేకాధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- కామారెడ్డి ప్రజావాణిలో 57 ఫిర్యాదులు

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను అధికారులు పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని కలెక్టరేట్ ఏవో మసూర్ అహ్మద్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని 25 నెంబర్ గదిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను, వినతులను ప్రజల నుంచి కలెక్టరేట్ ఏవో స్వీకరించారు. అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు ఏవో సిఫారసు చేశారు.

ఈ సందర్భంగా ఏవో మాట్లాదుతు జిల్లా కేంద్రంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వ్యయప్రయాసలకోర్చి వస్తున్న ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఫిర్యాదులను శాఖల వారీగా స్వీకరించి వాటి పరిష్కా రానికి ప్రాధాన్యమివ్వాలన్నారు. ప్రజా వాణిలో వస్తున్న ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచకుండా వెంటనే పరిష్కరిం చాలని కోరారు. సోమవారం నిర్వహిం చిన ప్రజావాణికి 57 ఫిర్యాదులు రాగా అందులో రెవెన్యూ శాఖకు 27, పంచాయతీరాజ్ శాఖకు ఆరు, డిస్టిక్ జిల్లా ఉపాధి కార్యాలయానికి 5, హౌసింగ్ కార్యాలయా నికి 5, మహిళా శిశు విభాగానికి రెండు, జిల్లా పోలీస్ కార్యాలయానికి రెండు, ట్రైబల్ కార్యాలయా నికి రెండు, జిల్లా వ్యవసాయ శాఖ, ఎండోమెంట్, జిల్లా పంచాయతీ, జిల్లా విద్యాశాఖ, ఎలక్ట్రిసిటీ, ఎక్సైజ్, ఇరిగేషన్, ఎల్డీఎం, సర్వే అండ్ ల్యాండ్ రికార్డింగ్ శాఖలకు ఒక్కొక్కటి ఫిర్యాదు చొప్పున వచ్చాయి. ఈ కార్యక్రమంలో సూపరింటెంట్ సాయిబుజంగరావు, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

పసుపునకు మద్దతు ధర 18వేలతో మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలి

- రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్



మార్కెట్ యార్డులో పసుపును పరిశీలిస్తున్న నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

పసుపు పంట క్వింటాలకు రూ.18వేలు మద్దతు ధర నిర్ణయించి మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని, పసుపు బోర్డు వెంటనే ఏర్పాటు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించారు. పసుపు రైతులు, అధికారులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు.

వివరాలు మెయిన్‌లో..

లగ్గం సినిమా షూటింగ్ సందడి



క్లాప్ కొడుతున్న నిర్మాత

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లాలోని బీబి పేట మండలం జనగామ గ్రామంలో సోమవారం లగ్గం సినిమా షూటింగ్‌ను ఆ సినీ నిర్మాత తిమ్మయ్య గారి వేణుగోపాల్ రెడ్డి ఆయన నివాసంలో క్లాప్ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను నూతనంగా నిర్మిస్తున్న లగ్గం సినిమాలో సాయి రోషన్‌ను హీరోగా పరిచయం చేస్తున్నానని, హీరోయిన్‌గా రోషిని ఉంటుందన్నారు. డైరెక్టర్ రమేష్ చెప్పాలా ఎడిటర్ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో తెరకెక్కిస్తున్నామని, అలాగే మిగతా తారంగణం సప్తగిరి, చమ్మక్ చంద్ర, రచ్చ రవి తదితరులు ఇందులో నటిస్తున్నట్టుతెలిపారు. ఈ సినిమా పూర్తిగా సంప్రదాయాల నేపథ్యంలో కొనసాగుతుందని అన్నారు. ఈ సినిమాను పల్లెటూరి నేపథ్యంలో నిర్మించడంతో బలగం సినిమాను మించిపోతుందని పలువురు అంచనా వేస్తున్నారు.

దోమల బెడద నివారించాలని ఎంపీడీవోకు వినతి

నవతెలంగాణ-నవీపేట్

మండల కేంద్రంలో దోమల బెడదను నివారించాలని వార్డు సభ్యుడు నవీన్‌రాజ్ ఎంపీడీవో సాజిద్ అలీకి సోమవారం వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో తీవ్రమైన దోమల బెడద ఉందని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తీవ్రమైన దోమలతో వ్యాధుల బారిన పడి ఆసుపత్రుల పాలవుతున్నారని, వెంటనే దోమల బెడదను నివారించేందుకు మందు పిచికారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రవీందర్ నాయక్ అన్నారు.



వినతి పత్రం అందజేత

అంతర్జాతీయ కరాటే పోటీల్లో ఏర్గట్ల విద్యార్థినికి బంగారు పతకం

నవతెలంగాణ-ఏర్గట్ల

అంతర్జాతీయ స్థాయిలో ఈ నెల 2,3,4 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించిన కరాటే పోటీల్లో ఏర్గట్ల విద్యార్థిని ఎన్.శ్రీనిధి 14 సంవత్సరాల విభాగంలో బంగారు పతకం గెలుపొందినట్లు జగిత్యాల చీఫ్ ఇన్స్ట్రక్టర్ పసునూరి అవినాష్ తెలిపారు. వివిధ దేశాల నుంచి, రాష్ట్రాల నుంచి దాదాపు 200 మంది కరాటేకు చెందిన విద్యార్థులు పాల్గొనగా శ్రీనిధి ఈ ఘనత సాధించిందని అన్నారు.



మెడల్స్, ప్రశంస పత్రాలు చూపుతున్న విద్యార్థులు

నియామక పత్రాలు ఇప్పించాలని వినతి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 61 సంవత్సరాలు పైబడిన వీఆర్‌ఏల వారసులు సోమవారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. గత రాష్ట్ర ప్రభుత్వం వీఆర్‌ఏలను రెగ్యులర్ చేస్తూ జీవో జారీ చేసిందని, అందులో 3797 మందిని 61 సంవత్సరాలు పైబడిన వారిగా ప్రభుత్వం గుర్తించిందని పేర్కొన్నారు. వారి వారసులకు చదువులను బట్టి క్యాడర్ నిర్ణయించిన జీవోలను బీఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిందని, జీవోలు జారీ అయి ఆరు నెలలు గడుస్తున్న తమకు ఇప్పటివరకు నియామకపత్రాలు ఇవ్వలేదని వినతిపత్రంలో ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ప్రభుత్వం నుంచి నియామకపత్రాలు అందేలా చూడాలని వేడుకున్నారు. ఇందుకు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సానుకూలంగా స్పందించి కచ్చితంగా నియామక ఉత్తర్వులు ఇప్పించడానికి ప్రయత్నం చేస్తానని హామీనిచ్చారు. వినతి పత్రంతోపాటు అప్పటి ప్రభుత్వం ఇచ్చిన 81, 85 జీవో కాపీలు అందించాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సూచించినట్లు వీఆర్‌ఏల వారసులు తెలిపారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని కలిసినవారిలో సజ్జు, శంకర్, శ్రీనివాస్, మూర్తి, తదితరులు ఉన్నారు.

ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో
అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి

- ఈవీఎంల ఎఫ్ఎల్‌సి ప్రక్రియను పర్యవేక్షించిన కలెక్టర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

జిల్లా కేంద్రంలోని వినాయకనగర్‌లో గల ఈవీఎం గోడౌన్‌ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ సీల్‌ను తెరిచారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్‌లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను పరిశీలించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరును ప్రాథమికంగా పరిశీలన (ఎఫ్.ఎల్.సి) జరిపేందుకు ఈసీఐఎల్‌కు చెందిన 17మంది సాంకేతిక నిపుణుల బృందం జిల్లాకు చేరుకుంది. ఈ బృందం దాదాపు పది రోజుల పాటు ఇక్కడే ఉండి ఈవీఎంల పనితీరును క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. స్థానికంగా గల 2916 బ్యాలెట్ యూనిట్లు, 1752 కంట్రోల్ యూనిట్లు, 2373 వీవీప్యాట్‌లను నిపుణుల బృందం పరిశీలిస్తుందని ఎన్నికల విభాగం అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ ప్రక్రియ కొనసాగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తూ, నిబంధనలు తు.చ తప్పకుండా పాటించాలన్నారు. ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్లు చిత్రామిశ్రా, పి.యాదిరెడ్డి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిణి కృష్ణవేణి, ఆర్డీఓలు రాజేంద్రకుమార్, రాజాగౌడ్, వినోద్ కుమార్, భుజంగరావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, సంతోష్, విజయేందర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులున్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్

క్యాన్సర్‌పై అవగాహన సదస్సు



క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తున్న వైదులు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కూనేపల్లి గ్రామం సబ్ సెంటర్లో ఆయుష్ డాక్టర్ ప్రమోదిత క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు ఆమె తెలిపారు. ప్రతి అవయవానికి వేరువేరు లక్షణాలతో మానకుండా ఏర్పడే పుండు, కణతి లాంటి లక్షణాలు ఉంటే వెంటనే డాక్టర్లను సంప్రదించాలన్నారు. ముఖ్యంగా క్యాన్సర్ ఆడవారికి రొమ్ములో గడ్డలు, గర్భాశయం ముఖద్వారా క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందన్నారు. హెచ్ఈఓ కరిపి రవీందర్ మాట్లాడుతూ.. పాన్‌పరాగ్, జర్దా, గుట్కా తినడం వల్ల గొంతు క్యాన్సర్ వచ్చే అవకాశాలు చాలా ఉన్నాయని తెలిపారు. ఇవే కాకుండా బోన్ క్యాన్సర్, ప్రోస్టేట్ ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చినప్పుడు బరువులు తగ్గే అవకాశం ఉంటుందని శ్వాస పీల్చడానికి అవస్థలు పడతారన్నారు. మొదట్లో ఈ లక్షణాలను కలిగిన వారు వెంటనే డాక్టర్‌ను సంప్రదించినట్లయితే వాటిని నయం చేసే అవకాశం ఉందన్నారు. క్యాన్సర్‌కు భయపడాల్సిన అవసరం లేదని ధైర్యంగా ముందుకు వచ్చి వాటిని తగ్గించుకునే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త భాగ్య, ఆశ వర్కర్లు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

నవతెలంగాణ-మోపాల్

గిరిజన(బంజారా) ఆరాధ్య దైవ గురువు శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సెలవు దినంగా ప్రకటించాలని నాయకులు కేతావత్ సురేష్ నాయక్ సోమవారం పేర్కొన్నారు. సేవాలాల్ మహారాజ్ గిరిజన బంజారా సమాజానికి ఆరాధ్య దైవమని, అలాగే ప్రతి లంబాడి బంజారా మహిళలు ఆ రోజున జయంతిని ఎంతో వైభగంగా జరుపుకుంటారని తెలిపారు. అలాగే బంజారా సమాజ అభివృద్ధికి చైతన్యానికి కృషిచేసిన మహనీయుడు అని వివరించారు.

గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

నవతెలంగాణ-ఎడపల్లి

గ్రామాభివృద్ధికి గ్రామస్తుల సహకారం తప్పక అవసరమని, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గ్రామ అభివృద్ధి కమిటీ పాలకవర్గం సభ్యులు అన్నారు. 2022, 2023 సంవత్సరాల కాలంలో గ్రామాభివృద్ధి కమిటీగా పనిచేసిన పాలకవర్గం నుంచి నూతనంగా ఎన్నుకోబడిన గ్రామ అభివృద్ధి కమిటీ పాత కమిటీ నుంచి బాధ్యతలను స్వీకరించారు. సమావేశంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మద్ది పురుషోత్తం, ఉపాధ్యక్షుడు చేపూర్ శ్రీనివాస్‌గౌడ్, కార్యదర్శి సుంకరి లక్ష్మణ్, కోశాధికారి వడ్ల గంగరాజు, సలహాదారులు గూప గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

16న దేశవ్యాప్త కార్మిక సమ్మె

- గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె- గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎన్ఆర్ భవన్, కోటగల్లిలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.ముత్తెన్న ఎం.సుధాకర్ మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వం తొమ్మిదిన్నర సంవత్సరాలుగా దేశ ప్రజలకు, ముఖ్యంగా కార్మిక వర్గానికి చేసిందేమీ లేదన్నారు. ఎన్నోఏళ్ల పోరాడి సాధించుకున్న హక్కులను కూడా కాలరాస్తూ 04 కార్మిక వ్యతిరేక కోడ్‌లను తీసుకువచ్చిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలను అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ కంపెనీలకు అప్పగించిందన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్పొరేట్-మతతత్వ విధానాలను ప్రతిఘటించాలన్నారు. మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై చార్జ్ షీట్ ప్రకటిద్దామన్నారు. 2024 ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె - గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని జిల్లాలోని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లేష్, జిల్లా నాయకులు డి.కిషన్, బి.మురళి, టి.విటల్, డి.కిరణ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న చేస్తున్న నాయకులు

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

- కలెక్టర్‌కు ఫిర్యాదు



నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని నెహ్రూనగర్ గ్రామంలో తాగునీటి సమస్య రాకుండా సంబంధిత శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ నెహ్రూనగర్ గ్రామ ఎంపీటీసీ, ఎడపల్లి మండలం వైస్ ఎంపీపీ ఇమ్రాన్ ఖాన్ జిల్లా కలెక్టర్‌కు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. మిషన్ భగీరథ నీరు రావడం లేదని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. మిషన్ భగీరథ 150 కేయల్ ట్యాంక్‌లో చేశారని, మిషన్ భగీరథ నీరు 150కేయల్ వాటర్ ట్యాంక్ నిండకపోవడం వల్ల ఒక పంపు జానకంపేట్ వద్ద తయారు చేసినట్టు తెలిపారు. పంపు పనులు అతిత్వరగా పూర్తిచేస్తేనే నీటి ఎద్దడిని నివారించగలమని పేర్కొన్నారు. ఆయన వెంట స్థానిక గ్రామస్తులు ఉన్నారు.

ఈచలాన్ గడువు 15 వరకు పెంపు

- వినియోగించుకోండి : పోలీస్ కమిషనర్

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వాహనాదారులందరూ తమ తమ వాహనాలపై గల పెండింగ్ ఈచలాన్లను త్వరితగతిన చెల్లించాలని సీపీ కల్మేశ్వర్ సూచించారు. ప్రభుత్వం 26-12-2023 నుంచి పెండింగ్ ఈ-చలాన్లపై రాయితీ కల్పిస్తుందని, ఆ రాయితీని చెల్లించేందుకు ఈ నెల 15 వరకు గడువు తేదీని పొడిగించిందని పేర్కొన్నారు. కావున వాహనాదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ప్రజావాణికి 97 ఫిర్యాదులు



ఫిర్యాదులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 97 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్‌తో పాటు, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.మకరందు, డీపీఓ జయసుధకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ.. సమస్యలను పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ నిజామాబాద్ రీజియన్ కాన్ఫరెన్స్



నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక శ్రావ్యగార్డెన్స్‌లో యూనియన్ బ్యాంక్ అవార్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నిజామాబాద్ రీజియన్ రీజనల్ కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. దీనిలో సుమారు 350మంది సభ్యులు, రాష్ట్రస్థాయి నాయకులు, యూనియన్ బ్యాంక్ నిజామాబాద్ రీజియన్ రీజనల్ హెడ్ శంకర్ హేంబ్రం పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ అవార్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నిజామాబాద్ రీజియన్ రీజనల్ సెక్రెటరీగా కామ్రేడ్ సి.హెచ్.మనోజ్‌సింగ్, డిప్యూటీ రీజనల్ సెక్రెటరీలుగా కామ్రేడ్ వంశీ కృష్ణ, మేఘన, సుశీల్‌కుమార్, అసిస్టెంట్ రీజనల్ సెక్రెటరీలుగా కామ్రేడ్ భాస్కర్, సాయన్న, కోశాధికారిగా వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఖిల్లా జైలును సందర్శించిన గూపన్‌పల్లి విద్యార్థులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

గూపన్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులు నిజామాబాద్ నగరంలోని ఖిల్లా జైలును సోమవారం సందర్శించారు. రాష్ట్రకూట రాజులు కట్టిన ఖిల్లా, రఘునాథుడు నిర్మించిన రామాలయం, మహాకవి దాశరథి, వట్టికోట ఆళ్వారుస్వామి నిర్బంధించబడ్డ ఖిల్లా జైల్లోని 8వ బారాకును, ఉరి వేసే గది, మూలాఖత్ ప్రాంతం, దీప స్తంభం, ధ్యానశాల, చారిత్రాత్మకమైన బొడ్డెమ్మ చెరువు, అధునాతనంగా నిర్మించబడ్డ ట్యాంక్‌బండ్‌ను సందర్శించారు. చరిత్రకారుడు కంకణాల రాజేశ్వర్, ఖిల్లా కమిటీ సభ్యుడు శంకర్ విద్యార్థులకు అనేక విశేషాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఘనపురం దేవేందర్, కే. మంజులత, శ్రీరామ లక్ష్మణ్ విద్యార్థులు ప్రియాంక, మేఘన, తంజీలా బేగం, వైశాలి, కావేరి, అక్షయ, స్టీవెన్, ప్రవీణ్, రామ్ చరణ్, అభినయ్, కార్తీక్, నాగభూషణం, లోకేశ్ తదితరులు పాల్గొన్నారు.



ఖిల్లా జైలును సందర్శించిన విద్యార్థులు

రాష్ట్రస్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచిన మాలతి

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మాలతి, జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయికి వెళ్లగా రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్‌లో మూడవ స్థానాన్ని సాధించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తన తండ్రి, స్థానిక ఉపాధ్యాయుల సహాయ సహకారాలతో ఈ స్థాయికి వచ్చానని, ఎలాగైనా జాతీయస్థాయిలో ప్రతిభ కనబరచాలని ఎంతో ఆశగా ఉందన్నారు. కరీంనగర్ జిల్లాలో రాష్ట్రస్థాయి పోటీలలో 76కేజీల విభాగంలో మూడో స్థానంలో నిలిచినందుకు పాఠశాల ప్రిన్సిపల్ బలరాం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు జ్యోతి, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, తదితరులు ఉన్నారు.



ప్రతిభ కనబరిచిన మాతలిని అభినందిస్తున్న దృశ్యం

ఘనంగా డీసీసీబీ డైరెక్టర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-బోధన్

డీసీసీబీ డైరెక్టర్, అమ్దాపూర్ సొసైటీ చైర్మెన్ గిర్దావర్ గంగారెడ్డి 58వ జన్మదిన వేడుకలు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బుద్దె సావిత్రి రాజేశ్వర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మెన్ వీఆర్ దేశాయ్, వైస్ చైర్మెన్ షకీల్, నాయకులు బుద్దె రాజేశ్వర్, సంజీవ్, శివకాంత్ పటేల్, సుదర్శన్, దండు పీరయ్య, గణేష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

మూడోరోజు ప్రశాంతంగా ఎంఈడ్ పరీక్షలు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో ఎంఈడ్ ఒకటవ, రెండవ, మూడవ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలు గిరిరాజ్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో 3వ రోజు ప్రశాంతంగా జరిగాయి. సోమవారం ఉదయం, మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు 39 మంది అభ్యర్థులకు గాను 39 మంది హాజరయ్యారని ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ ఘంటా చంద్రశేఖర్ తెలిపారు.

బాలికలు అన్ని రంగాలలో రాణించాలి

నవతెలంగాణ-దోమకొండ

దోమకొండ మండల కేంద్రంలో ని స్థానిక తెలంగాణ సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి బావయ్య, మోటివేషనల్ స్పీకర్ రాము డిహబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు "బేటి బచావో బేటి పడావో" పై అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికల సంరక్షణకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రస్తుత పోటీ ప్రపంచంలో బాలికలు, స్త్రీలు అన్ని రంగాలలో పోటీ పడుతున్నారని తెలిపారు. యోగ, ధ్యానంతో పాటు చదువు పై శ్రద్ధ వహించాలని, బాలికలు చదువుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు బాలికల సంక్షేమంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో, సిడిపిఓ రోచిష్మా మోటివేషనల్ స్పీకర్ రాము, కళాశాల ప్రిన్సిపాల్ శివరాం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాము

దోమల బెడద తొలగించండి



వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-సందిపేట్

వెల్మల్ గ్రామంలో దోమల నివారణ, మురికి కాల్వల శుభ్రం, కుక్కల బెడద తొలగించాలని స్థానిక పంచాయతీ సెక్రటరీ రంజిత్‌కు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు సోమవారం ఫిర్యాదు చేశారు. గత కొన్ని చోట్ల ఏడాది నుంచి మురికి కాల్వలు శుభ్రం చేయకపోవడంతో దోమల ద్వారా విషజ్వరాలు వ్యాపిస్తున్నాయని తెలిపారు. రాత్రుల్లో పశువులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని పేర్కొన్నారు. కాలనీల్లో దుర్వాసన వస్తూ ఇబ్బందులు పడుతున్నామని వెంటనే మురికి కాల్వలు శుభ్రం చేయాలని పేర్కొన్నారు. ఫాగింగ్ యంత్రాలతో దోమల మందు పిచికారీ చేయాలని వారు కోరారు. దీంతో పాటు వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని పై అధికారులు వాటిని నివారించేలా చూడాలన్నారు.

సర్పంచ్, ఉపసర్పంచ్‌కు సన్మానం

నవతెలంగాణ-మోపాల్

మంచిప్ప గ్రామపంచాయతీ పాలకవర్గం ఫిబ్రవరి 1తో ముగిసిన సందర్భంగా సోమవారం మంచిప్ప విడిసి పాలకవర్గం, గ్రామపంచాయతీ సిబ్బంది కలిసి గ్రామపంచాయతీ సర్పంచ్ సిద్దార్థ, ఉపసర్పంచ్ జగదీశ్వర్, వార్డ్ మెంబర్లు సాయిరెడ్డి, మైసన్న, ప్రవీణ్, లతా, ఊర్మిల, శాలిబాయ్, పుష్పలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో విడిసి ప్రెసిడెంట్ నరేష్ దేవిసింగ్, కోఆప్షన్ అజీమ్, యువజన సంఘాల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



సర్పంచ్, ఉపసర్పంచ్‌లను సన్మానిస్తున్న పలువురు

కబడ్డీ ఎంపిక పోటీలు

నవతెలంగాణ-ముప్కాల్

ఈ నెల 7న జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్-16 విభాగంలో కబడ్డీ (బాల,బాలికల) ఎంపిక పోటీలను ముప్కాల్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కె.గంగాధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడాకారులు ఉదయం 9:30 లోపు చైతన్య నెహ్రూ యువజన సంఘం క్రీడా మైదానంలో రిపోర్టు చేయాలని కోరారు. ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ఎంపిక చేసి సూర్యాపేటలో జరిగే పోటీలకు పంపనున్నట్లు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు ఈ కింది 9440355999, 9989814410 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

పొతంగల్ సహకార సంఘం 9 మంది డైరెక్టర్లు రాజీనామా

నవతెలంగాణ-పొతంగల్



పొతంగల్ మండల కేంద్రంలోని సహకార సంఘం 9 మంది డైరెక్టర్లు సోమవారం రాజీనామా చేశారు. ఒకప్పుడు ఉత్తమ సేవలు అందించిన ఈ సహకార సంఘంలో.. ప్రస్తుతం అక్రమాలు జరిగాయన్న ఆరోపణలో వార్తల్లోకెక్కింది. ఈ సహకార సంఘాన్ని ఇటీవలే డీసీవో సైతం సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. అయితే ఈ సహకార సంఘంలో చోటుచేసుకున్న అవకతవకలపై సొసైటీ చైర్మెన్‌తో పాటు సొసైటీ కార్యదర్శి వివిధ సమావేశాల్లో సరైన సమాధానాలు సైతం చెప్పలేదని విమర్శలున్నాయి. ఈ నేపథ్యంలో 9 మంది డైరెక్టర్లు రాజీనామా చేసినట్టు తెలుస్తోంది.

ఏఐపీకేఎస్, ఏఐపీఎంఎస్ కార్మిక కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-బోధన్

అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం బోధన్ మండల నూతన కార్యవర్గాల ఎన్నికను సోమవారం నిర్వహించారు. అధ్యక్షులుగా పడాల శంకర్, ఉపాధ్యక్షులుగా సి.హెచ్.గంగయ్య, ఎస్.మొగులయ్య, ప్రధాన కార్యదర్శిగా సుల్తాన్ సాయిలు, సహాయ కార్యదర్శులుగా పోశెట్టి, ఎన్.గోపాల్, కోశాధికారిగా రాజు, కార్యవర్గ సభ్యులుగా ఏడుగురిని ఎన్నుకున్నారు. అలాగే అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులుగా సంతోష్, ఉపాధ్యక్షులుగా ఎ.గంగాధర్, ఎన్.భూమయ్య, ప్రధాన కార్యదర్శిగా గంధం, సీతారాం, సహాయ కార్యదర్శులుగా ఎండి సలీమ్, ఎస్.బాలయ్య, కోశాధికారిగా గణపతి, ఏడుగురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

కంటివైద్య శిబిరానికి స్పందన



నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

నాగిరెడ్డిపేట్ మండలంలోని జప్తి జాన్కంపల్లి గ్రామంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు మెడికల్ ఆఫీసర్ సుజన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా 52 మందికి చికిత్సలు నిర్వహించామని, అందులో 13 మందికి కంటి సమస్య ఉండడంతో ఈనెల 7న బాన్సువాడకు తరలిస్తున్నట్లు ఆయన తెలిపారు. బాన్సువాడలో కంటికి సంబంధించి ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు మెడికల్ ఆఫీసర్ తెలిపారు. కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు హరికిషన్, మాజీ సర్పంచ్ సాయిలు, వైద్య సిబ్బంది సంధ్యారాణి, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

ఏడీఈకు సన్మానం



నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యుత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలో గల 17 జిల్లాలలోని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుండి ఉత్తమ ఏడీఈ గా అవార్డు అందుకున్న కిరణ్ చైతన్యను అఖిల భారతీయ ప్రజాసేవ సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకం శ్యామ్ రావు మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలందించి ఇంకా అవార్డులు తీసుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు మోతే లావణ్య మరియు విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మూతపడే స్థాయి నుంచి..
కార్పొరేట్ హంగులతో ప్రభుత్వ స్కూల్

- నిజాయితీ బ్యాంక్, బడి బ్యాంక్‌ల ఏర్పాటుతో ఆదర్శం

నవతెలంగాణ-రాజంపేట్

ప్రస్తుతం మారుతున్న కాలంతో పాటుగా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పోటీ పడుతున్నాయి. అందుకు ఆదర్శమే రాజంపేట్ మండలంలోని ఆరేపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల. గతంలో పాఠశాల మూతపడే స్థాయి నుండి ప్రస్తుతం 300 విద్యార్థుల వరకు దాని ప్రస్థానం కొనసాగుతోంది. ఐదో తరగతి వరకు ఉండే పాఠశాలను 8వ తరగతి వరకు అభివృద్ధి చేసినట్టు ఎస్ఎంసీ చైర్మన్ అంకం శ్యామరావు తెలిపారు. తాను చదువుకున్న పాఠశాలను అభివృద్ధి చేయాలని దృఢ సంకల్పంతో ముందుకు వచ్చినట్టు తెలిపారు.

ప్రస్తుతం కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఈ ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన కొనసాగుతోంది. ప్రస్తుతం ప్రభుత్వ ఉపాధ్యాయులు ఒక్కరే ఉన్నప్పటికీ 12 మంది విద్యా వాలంటీర్లతో పాఠశాలను కొనసాగిస్తున్నారు. పాఠశాలకు చుట్టుపక్కల గ్రామాల నుంచి సైతం విద్యార్థులు వస్తున్నారు.

రాష్ట్రస్థాయిలో స్వచ్ఛ విద్యాలయ పురస్కారం అందుకున్న కామారెడ్డి జిల్లాలో ఏకైక పాఠశాల ఆరేపల్లి పాఠశాల. టిఎల్ఎం పద్ధతి ద్వారా విద్యార్థులకు విద్యా బోధన చేపట్టడం, అధునాతనమైన లైబ్రరీ ప్రతి ఒక్క విద్యార్థికి ప్రత్యేకమైన డ్రెస్ కోడ్ ను పాఠశాలలో అమలు చేస్తున్నారు. పాఠశాలలో ప్రతి ఒక్క విద్యార్థి నిజాయితీగా ఉండాలని ఉద్దేశ్యంతో నిజాయితీ బ్యాంక్ అనే బాక్స్‌ను ఒకటి ఏర్పాటు చేశారు. ఇందులో ఏ విద్యార్థికైనా పాఠశాలలో వస్తువు దొరికినట్లయితే ఆ విద్యార్థి ఆ బ్యాంకులో ఆ వస్తువును వేసి తన నిజాయితీని నిరూపించుకుంటాడు. అదేవిధంగా పాఠశాలల్లో బడి బ్యాంక్ అనే కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ప్రతి ఒక్క విద్యార్థి వారి దగ్గర ఉన్నటువంటి నగదును ఈ బడి బ్యాంకులో జమ చేసి వారి అవసరాల నిమిత్తం డ్రా చేసుకోవచ్చు. ఈ విధంగా చేయడం ద్వారా విద్యార్థులకు బ్యాంకుల్లో లావాదేవీలకు సంబంధించిన టువంటి అవగాహన కలుగుతుందని పాఠశాల ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు, ప్రతి విద్యార్థికి అర్థమయ్యే విధంగా డిజిటల్ క్లాస్ లో నిర్వహణ ఈ పాఠశాలలో ప్రాముఖ్య తను సంతరించుకుంది.

పాఠశాలలో విద్యార్థి ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశ్యంతో కిచెన్ గార్డెన్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో విద్యార్థులకు పోషకాలు కలిగించేటువంటి పాలకూర, మెంతికూర, తోటకూర వంటి ఆకుకూరలను పెంచి విద్యార్థులకు అందజేస్తున్నారు. దీనితో విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. జల సంరక్షణలో భాగంగా పాఠశాల ఆవరణంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం కిచెన్ గార్డెన్ కు సంబంధించిన టువంటి వర్మీ కంపోస్టును తయారుచేసి ఆకుకూరలకు అందజేయడం ద్వారా విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని పూర్తిగా ఆర్గానిక్ పద్ధతిలోనే ఆకుకూరలు పండిస్తామని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. విద్యార్థులను ఆకర్షించుకునేందుకుగాను పాఠశాల గదులను పూర్తిగా రైలు బండి రంగులతో పాఠశాలను ముస్తాబు చేశారు. పాఠశాలను జిల్లా పరిషత్ పాఠశాలగా చేసే దృఢ స్థలంకల్పంతో ముందుకు వెళ్తున్నట్టు తెలిపారు.



ట్రైన్‌బోగిలుగా పెయింటింగ్.. తాగునీటి వసతి.. ప్రత్యేక యూనిఫాంలో విద్యార్థులు

బాధ్యతగా నిర్వర్తిస్తున్నాం..

ఎస్ఎంసి చైర్మన్ అంకం శ్యామ్‌రావు



నేను చదువుకున్న పాఠశాలను అభివృద్ధి చెయ్యాలని దృఢ సంకల్పంతో అభివృద్ధికి శ్రీకారం చుట్టాం. ముందుకు ప్రస్తుతం మా పాఠశాలలో వివిధ గ్రామాల నుండి 300 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఒక్క ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఉన్నప్పటికీ 12 మంది విద్యా వాలంటీర్లతో విద్యా బోధన చేస్తున్నాం. మా పాఠశాలలో విద్యార్థులకు తగ్గట్టుగా తరగతి గదులు లేవు, ఉపాధ్యాయులు కూడా లేరు మా పాఠశాలకు అదనపు తరగతి గదులు, ఉపాధ్యాయులను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

అదనపు తరగతి గదులు మంజూరు చేయాలి

ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు గంగ మోహన్



మా పాఠశాలలో ప్రస్తుతం 300 మంది విద్యార్థులు ఉన్నప్పటికీ అదనపు తరగతులు లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. ఉపాధ్యాయులు లేకపోవడంతో ప్రస్తుతం విద్య వాలంటీర్ లను నియమించుకుని విద్యార్థులకు విద్యాబోధన చేపడుతున్నాం. వెంటనే అదనపు తరగతి గదులు, ఉపాధ్యాయులను నియమించాలి.

శాంతిభద్రతలకు సహకరించాలి



ఎస్సైని సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ ఎస్సై చైతన్య కుమార్ రెడ్డిని సోమవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఆర్ఎంపి పి ఎం పి అసోసియేషన్ మండల అధ్యక్షులు డాక్టర్ నిజ్జన విట్టల్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి మాట్లాడుతూ నాయకులు ప్రజలు శాంతి భద్రతలకు సహకరించాలని ఆయన సూచించారు. ప్రజలతో పోలీసులు మమేకమై ఉండాలన్నారు. ఫ్రెండ్లీ పోలీసు లో భాగంగా గ్రామాల్లో శాంతి భద్రతలకు భంగం కలిగించకుండా అందరి సహకారంతో ముందుకు వెళ్దామన్నారు. కార్యక్రమంలో ఎగ్గడి రాజు, సంద బాలయ్య, జి విట్టల్, దేవేందర్ రెడ్డి, కిష్టా గౌడ్, కాశీరాం, డాక్టర్ మౌలానా, జీవన్, తిరుపతి, సవాయి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ పాలకవర్గాలకు సన్మానం



సన్మానించిన పలువురు

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని మోడేగాం గ్రామంలో సోమవారం పాలకవర్గంతో పాటు సర్పంచ్ తిరుమల, ఉపసర్పంచ్ మచ్చర్ల రాజును పాలక సభ్యులను కార్యదర్శిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రామారెడ్డి : మండలంలోని మద్దికుంట, స్కూల్ తాండ, రెడ్డిపేట్ తోపాటు ఆయా గ్రామాల గ్రామపంచాయతీ పాలకవర్గం ఐదు సంవత్సరాలు పదవిని పూర్తి చేసుకొని గ్రామ అభివృద్ధిని ముందుండి నడిపించినందుకు గ్రామ మాజీ సర్పంచ్ తోపాటు పాలకవర్గానికి సోమవారం గ్రామ వి డి సి, పంచాయతీ కార్యదర్శులు వారికి శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు బొమ్మిడి రాంరెడ్డి, సునంద ప్రభాకర్ రావు, సలావత్ లలిత బుచ్చిరెడ్డి, ఉపసర్పంచులు నరేందర్, బాలయ్య, ఎంపీటీసీ లు రాజా గౌడ్, సత్యాళీ చంద్రు నాయక్, రాజేందర్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు రాజేష్, నరేష్, హరి లతా తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

- కార్యకర్తలు తల ఎత్తుకునేలా పనిచేస్తా
- ఎమ్మెల్యే తోట లక్ష్మికాంత్‌రావు

నవతెలంగాణ-నిజాంసాగర్

ప్రతి ఒక్క గ్రామంలో అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని, తనను కష్టపడి గెలిపించిన కార్యకర్తలు తల ఎత్తుకునేలా పని చేస్తానని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మికాంత్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని సుల్తాన్‌నగర్ గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన గెలుపునకు ముఖ్య కారణం కాంగ్రెస్ కార్యకర్తలని వాళ్లు ఇంటింటికి తిరిగి తనకోసం ప్రచారం చేశారని కొనియాడారు.

'నేను పని చేయకపోతే ప్రతి కార్యకర్త తల కిందికి వేసుకోవాల్సినా పరిస్థితి వస్తుంది. అలా వస్తే ఇంకోసారి కార్యకర్తలు ఓటు అడిగే పరిస్థితి ఉండదు. అందుకే ప్రతి కార్యకర్త తల ఎత్తుకునేలా పని చేస్తా' అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నట్టుగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నారని తెలిపారు. కొందరు వీటిపై విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో కూడా బీఆర్ఎస్ నాయకుల మాటలు వినొద్దని సూచించారు. ఆరు గ్యారెంటీలకు అందరూ అర్హులే అని అన్నారు.

అధికారులు ప్రజలతో మమేకమై పనిచేయాలి

అనంతరం నిజాంసాగర్‌లో నిర్వహించిన మండల ప్రజాపరిషత్ సాధారణ సర్వసభ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా వచ్చి పాల్గొన్నారు. తదనంతరం వివిధ శాఖల అధికారులు గత మూడు నెలల నుంచి చేసిన పనులపై ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారులు అందరూ కూడా ప్రజలతో మమేకమై పనిచేయాలని ఎట్టి పరిస్థితులలో ప్రజలకు ఇబ్బంది కలిగించకూడదని ఆయన అధికారులకు సూచించారు. ఏ గ్రామంలో సమస్య ఉంటే ఆ గ్రామానికి ఏ సమయానికి అంటే ఆ సమయానికి వెళ్లడానికి సిద్ధంగా ఉంటానని అన్నారు. అలాగే ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం దివ్యాంగులకు మంజూరైన త్రీ వీలర్ మోటార్ సైకిల్‌ను అందజేశారు. తదనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్లు, ప్రహరీ నిర్మాణానికి అలాగే బస్టాండ్‌లో మరుగుదొడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. గత ప్రభుత్వంలో కొందరి ప్రజలపై కక్ష సాధింపులు పాల్పడి వారికి కొన్ని సంక్షేమ పథకాలు నిలిపివేసిన విషయం తన దృష్టికి వచ్చిందని, వాటిని పరిశీలించి అర్హులైన అందరికీ కూడా పంపిణీ చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎవరిపైన కూడా కక్ష సాధింపులు ఉండవని అందర్నీ కలుపుకొని పోవడమే తమ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ చైర్మన్ ధఫేదర్ శోభ, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు పట్లోళ్ల జ్యోతి దుర్గారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్లు ఒంటరి కళ్యాణి విఠల్ రెడ్డి, నరసింహారెడ్డి వాజిద్ అలీ ,వివిధ శాఖల అధికారులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లికార్జున్ యూత్ అధ్యక్షుడు ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-పిట్లం

కుటుంబ కలహాలతో తీవ్ర మనస్థాపం చెంది ఓ వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన పిట్ల మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని బాయికాడి రాములు (33) తన భార్య అంజవ్వ ఇంట్లో ఎటువంటి పని చేయకుండా సంసారం పట్టించుకోవడం లేదని పలుమార్లు గొడవలు జరిగాయి. తీరుమార్చుకోవాలని పలుమార్లు సూచించినా ఆమె మార్చుకోలేదు. దీంతో జీవితంపై విరక్తి చెంది సోమవారం తెల్లవారుజామున ఇంట్లో నుండి వెళ్లిపోయి గ్రామ శివారులో గల ఈద్గా దగ్గర వేప చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తండ్రి గంగారాం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు. మృతదేహానికి పోస్టుర్టం నిమిత్తం బాన్సువాడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. కాగా మృతుడికి ఒక కుమారుడు , ఇద్దరు కూతుళ్లు ఉన్నట్లు తెలిపారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

నవతెలంగాణ-కామారెడ్డి

న్యాయవాదుల తీరు పట్ల పోలీసులు అనుచితంగా ప్రవర్తించిన తీరుకు నిరసనగా సోమ, మంగళవారాల్లో కోర్టు విధులు బహిష్కరించినట్టు న్యాయవాదులు తెలిపారు. సోమవారం విధులు బహిష్కరించి కోర్టు ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం రాత్రి పట్టణానికి చెందిన న్యాయవాది సింజిత్ గౌడ్ తన సోదరునితో కలిసి జాతీయ రహదారిపై గల ఒక రెస్టారెంట్లో భోజనం కోసం వెళ్లగా.. అక్కడే ఉన్న డీఎస్పీ ప్రకాశ్‌తో పాటు కానిస్టేబుల్స్.. న్యాయవాది వాహనాన్ని ఫోటో తీసినట్టు తెలిపారు. ఫోటో ఎందుకు తీస్తున్నావని ప్రశ్నించగా.. దుర్భాషలాడుతూ.. దాడికి దిగినట్టు ఆరోపించారు. అక్రమంగా అదుపులో తీసుకొని పోలీస్ జీపులో పోలీస్ స్టేషన్కు తరలించడంతోపాటు రాత్రి నుంచి ఉదయం వరకు అక్కడే నిర్బంధించినట్టు తెలిపారు. ఈ విషయమై కామారెడ్డి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు పోలీసుల తీరును ఖండించి విధులు బహిష్కరణ చేపట్టినట్టు తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి సదరు పోలీసు అధికారితో పాటు మిగిలిన సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అతిమాముల శ్రీధర్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.

రేషన్ కోసం పక్కూరికి..

- బ్రాహ్మణ్‌పల్లికి రేషన్ దుకాణం మంజూరుకు గ్రామస్తుల ఎదురుచూపులు

నవతెలంగాణ-నిజాంసాగర్

పరిపాలన సౌలభ్యంతో పాటు ప్రజలకు ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో గత ప్రభుత్వం కొత్త మండలాలను, పలు అమ్లేట్ గ్రామాలను జీపీలుగా ఏర్పాటు చేసింది. కానీ పలు నూతన పంచాయతీల్లో ఇంకా కొన్ని సౌకర్యాలు కల్పించలేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. నిజాంసాగర్ మండలంలోని బ్రాహ్మణ్‌పల్లిలో ఇప్పటికీ రేషన్ దుకాణం లేదని, దీంతో రేషన్ బియ్యం కోసం పక్కూర్లకు వెళ్లాల్సి వస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నిజాంసాగర్ మండలంలోని బ్రాహ్మణపల్లి.. ఆరేడ్ గ్రామం నుంచి విడిపోయి ఐదేండ్ల క్రితం పంచాయతీగా ఏర్పాటు చేసి రెవెన్యూ గ్రామంగా గత ప్రభుత్వం ప్రకటించింది. కానీ ఇప్పటివరకు ఆ గ్రామంలో చౌక ధరల దుకాణం మాత్రం మంజూరు చేయలేదు. గ్రామంలో సుమారు 200 కుటుంబాలకు రేషన్ కార్డు ఉంది. ప్రతి నెలా రేషన్ కోసం వ్యయాప్రయాసాలకోర్చి వెళ్తున్నట్టు ఆవేదన వ్యక్తం చేశారు. సరుకులు వచ్చాయంటే మూడు కిలోమీటర్ల దూరంగా ఆరేడ్ గ్రామానికే వెళ్లాల్సి వస్తుంది. దీంతో కొత్త గ్రామం మంజూరైనా రేషన్ దుకాణం లేదని వాపోతున్నారు. అక్కడి వరకు వెళ్తే.. డీలర్ సైతం ముందుగా ఆరేడ్ గ్రామస్తులకు బియ్యం ఇచ్చాకే తమకు ఇస్తున్నారని బ్రాహ్మణ్‌పల్లి గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీంతో కొన్నిసార్లు బియ్యం అందడం లేదని వాపోతున్నారు.

ప్రతి లబ్ధిదారూ సరుకుల కోసం పాత గ్రామానికి వెళ్లాలంటే కష్టంగా ఉందని అందులో కొందరు వృద్ధులు ఉన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే చౌక ధరల దుకాణాన్ని బ్రాహ్మణపల్లి గ్రామానికి మంజూరు చేయగలరని గ్రామంలోని ప్రజలు కోరుతున్నారు.



ఆపరేషన్‌కు ఆదుకోరూ..

- కిడ్నీ ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్న శిరీష
- ఆపన్నహస్తం కోసం ఎదురుచూపులు

నవతెలంగాణ-కామారెడ్డి



కిడ్నీ ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్న తనకు దాతలు ఆదుకొని పునర్జన్మ కల్పించాలని కామారెడ్డి పట్టణానికి చెందిన బాసెట్టి శిరీష ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. బాసెట్టి శిరీషకు చిన్నమల్లారెడ్డి గ్రామానికి చెందిన రజనీకాంత్‌తో పదేండ్ల క్రితం వివాహం కాగా, వారికి ఒక కుమారుడు ఉన్నాడు. వీరికిఒక కుమారుడు. ఆమెకు ఆరోగ్యం బాగాలేక హాస్పిటల్‌లో చూయించుకుంటే కిడ్నీలకు ఇన్పెక్షన్ అయిందని, ఆపరేషన్ తప్పకుండా చేయాలని డాక్టర్‌లు సూచించారు. ప్రస్తుతం ఆమె భర్త కామారెడ్డిలో చిన్న ప్రైవేట్ దుకాణంలో పని చేసుకుంటూ అద్దె ఇంట్లో నివాసముంటూ కుటుంబ పోషణను నెట్టుకొస్తున్నాడు. ఇప్పటికే నిమ్స్, ఉస్మానియా తదితర హాస్పిటల్‌లో చూపించుకున్నారు. డాక్టర్లు టెస్టులు చేసిన తర్వాత కచ్చితంగా కిడ్నీ ఆపరేషన్ చేయాలన్నారు. ఆపరేషన్‌కు సుమారు 8 లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారని, తనను చెల్లిగా, కూతురిగా భావించి ఆదుకోవాలని ఆమె కోరుతున్నారు. తల కొంత ఆర్థిక సాయం 9160643303 ఫోన్ పే లేదా గూగుల్ పే ద్వారా అందించాలని వేడుకుంటున్నారు.

ధూమపానానికి దూరంగా ఉండాలి

- అప్పుడే క్యాన్సర్‌ను అరికట్టవచ్చు
- జిల్లా వైద్యాధికారి లక్ష్మణ్ సింగ్

నవతెలంగాణ- రామారెడ్డి

ధూమపానాలైన సిగరెట్, గుట్కా, తంబాకు వంటి వాటిని ప్రజలు వాడకుంటేనే క్యాన్సర్‌ను అరికట్టవచ్చని జిల్లా వైద్యాధికారి లక్ష్మణ్ సింగ్ అన్నారు. మండలంలోని మద్దికుంటలో జిల్లా వైద్య బృందం క్యాన్సర్‌పై ఇంటింటి సర్వే నిర్వహించారు. గ్రామంలో గతంలో క్యాన్సర్‌తో చికిత్స పొంది ఐదుగురు క్యాన్సర్ కు బలి అయ్యారని, క్యాన్సర్ తో మరో నలుగురు చికిత్స పొందుతున్నారని లక్ష్మణ్ సింగ్ తెలిపారు. గ్రామంలో ప్రతినెల హెల్త్ క్యాంపు నిర్వహిస్తామని, గ్రామస్తులు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య బృందం, అన్నారం పిహెచ్సి వైద్యులు మానస, ఎంపిటిసి రాజేందర్, మాజీ సర్పంచ్ బొమ్మిడి రాంరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ నరేందర్, పంచాయతీ కార్యదర్శి హరి లతా, ఆశా వర్కర్లు, అంగన్వాడి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వైద్యాధికారి

ఈవీఎం గోదామ్ పరిశీలన

నవతెలంగాణ-కామారెడ్డి

ఎస్పీ కార్యాలయం సమీపంలోని ఉన్న ఈవిఎం గోదామ్‌ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, అదనపు కలెక్టర్ చంద్ర మోహన్, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో తెరిచి ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని పరిశీలించారు. భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరును ఫస్ట్ లెవెల్ చెకింగ్ (ఎఫ్.ఎల్.సి) చేయుటకు ఈ.సీ.ఐ.ఎల్ నుండి (9) మంది సాంకేతిక నిపుణుల బృందం జిల్లాకు చేరుకుంది. వీరు ఈ నెల 14 వరకు ఇక్కడే ఉండి బ్యాలట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వి.వి. ఫ్యాట్ లను పరిశీలించనున్నారని కలెక్టర్ పేర్కొన్నరు. ఈ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిబంధనలు తు.చ తప్పకుండా పాటిస్తూ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కొనసాగేలా చూడవలసినదిగా కలెక్టర్ ఎన్నికల విభాగం అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం అధికారులు అనిల్ కుమార్, ఇందిరా ప్రియదర్శిని తదితరులున్నారు.


ఈవీఎం గోదామ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, AT: NIZAMABAD
ARB.NO. 216 OF 2022

BETWEEN:-
M/s.Kapil Chits (Kakatiya) Pvt Ltd., Kanteshwar Branch.
...Disputant
And
Katakam Shiva Kumar & Others
...Opponents

To,
OP-5.Katakam Shobha Rani, W/o. Late Katkam Shiva Kumar, aged: about 40 years, Occ: House Hold, R/o.H.No : 4-37, Pochampad, Soanpet, Balkonda Mandal, Nizamabad Dist.
...Opponent No.5

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court **on the 28-02-2024 by 11:00 A.M.** If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

//BY ORDER OF THIS COURT//
SD/-
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NIZAMABAD

కోటార్మూర్ పాఠశాలలో విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ



నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని కోటార్మూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు నోట్‌బుక్స్, స్టేషనరీ వస్తువులను రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పట్వారి గోపికృష్ణ మాట్లాడుతూ.. రోటరీ చేసే సేవలు విద్యారంగానికి, వైద్య రంగానికి మరింత సేవలు అందిస్తామని వారు అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీష్ మాట్లాడుతూ.. రోటరీ సేవలు స్ఫూర్తిదాయకమని, వారు చదువుకునే విద్యార్థులకు చేసే సేవలు దేశ అభివృద్ధికి తోడ్పడతాయని చెప్పారు. తదనంతరం రోటరీ క్లబ్ అధ్యక్షులు పట్వారి గోపికృష్ణ కార్యదర్శి పట్వారీ తులసి, కోశాధికారి, ప్రాజెక్టు చైర్మన్, స్పాన్సర్ లక్ష్మి నారాయణను మర్యాదపూర్వకంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రోటరీ మాజీ అధ్యక్షులు ప్రవీణ్‌పవార్, గోనె దామోదర్, రాస ఆనంద్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన పద్మశాలి తర్ప 16 సంఘం నూతన కార్యవర్గం



నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ పద్మశాలి గౌతమ బుద్ధ వీధి తర్ప నెంబర్ 16 సంఘం నూతన అధ్యక్షులు అవధూత రాములు ఆధ్వర్యంలో నిజామాబాద్ నగర ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిసి తన నూతన కార్యవర్గాన్ని పరిచయం చేశారు. ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. సంఘం అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అలాగే ప్రతి సంఘం సభ్యుడికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి సబ్బని రవి, ఉపాధ్యక్షులు పెంటి దుర్గాదాస్, సహాయ కార్యదర్శులు బొద్దుల రామకృష్ణ, వల్లకాటి ప్రణీత్, గంజిరాజు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం.. ప్రాణదానంతో సమానం

- మున్సిపల్ చైర్మన్ తూము పద్మావతి



రక్తదాన శిబిరంలో పాల్గొన్న అధికారులు

నవతెలంగాణ-బోధన్

అత్యవసర పరిస్థితిలో ఉన్న వారికి రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమని బోధన్ మున్సిపల్ చైర్మన్ తూము పద్మావతి అన్నారు. సోమవారం బోధన్ పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో ఆరోగ్య జ్యోతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య జ్యోతి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఆరోగ్య జ్యోతి ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. అంతే కాకుండా ఆపదలో ఉన్న వారికి ఆదుకోవాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ రక్తదాన శిబిరం మహోన్నతమైనదని అభినందించారు. ప్రతి ఒక్కరు ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి సమాచారం చేసిన వెంటనే రక్తదానం చేసే ఆదుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా యువకులు, పలువురు ఉద్యోగులు స్వచ్ఛందంగా హాజరై రక్తదానం చేశారు. కార్యక్రమంలో బోధన్ ఏసీపి కిరణ్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రాహుల్, బాన్సువాడ ప్రభుత్వాసుపత్రి సూపర్డెంట్ శ్రీనివాస ప్రసాద్, ప్రముఖ వైద్యులు డాక్టర్ సుధాకర్, డాక్టర్ సునీల్ కుమార్ చౌదరి, డాక్టర్ పద్మజ, పట్టణ సిఐ వీరయ్య, ఎమ్మెస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-ముప్కాల్

జిల్లా యాదవ (గొల్ల) విద్యార్థులకు 2022-23 విద్యా సంవత్సరానికి గానూ ప్రతిభ పురస్కారాలకై విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్టు యాదవ సంఘం జిల్లా ప్రతినిధులు ముక్కపల్లి శ్రీకాంత్ యాదవ్, కట్ట మహేష్ యాదవ్ తెలిపారు. 2022-23 విద్యా సంవత్సరంలో (విద్యార్థులు) 10వ తరగతి, ఇంటర్ విద్యార్థులు 90శాతంపై మార్కులు, డిగ్రీ, పీజీ విద్యలో 80 శాతం మార్కులను పొందివుంటే ఆ విద్యార్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించి ఉత్తమ విద్యార్థులకు 'ప్రతిభ పురస్కారాలు' అందజేయనున్నట్టు వివరించారు. కావున విద్యార్థులు తమ తమ మార్కుల జాబితా, కుల ధ్రువీకరణ పత్రం, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫొటోలతో ముప్కాల్ మండల కేంద్రంలోని "కెజీఎం కాంప్లెక్స్"లోని యాదవ సంఘం ట్రస్టు కార్యాలయంలో అందజేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. మరిన్ని వివరాలకు 9440360416, 9912398898 నెంబర్లను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో యాదవ సంఘం ప్రతినిధులు ఏట్టెం మహేష్ యాదవ్, చింతల గంగాధర్, గోల్కొండ మహేష్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, సాగర్ యాదవ్, రాజమల్లు యాదవ్, డాక్టర్ రమేష్ యాదవ్, నరేంధర్ యాదవ్, రాజమల్లు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో విధులు నిర్వర్తించాలి

- డిపివో జయసుధ, ఆర్డీవో రాజేంద్ర కుమార్



మాట్లాడుతున్న ఆర్డీవో రాజేంద్ర కుమార్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

అధికారులు అంకితభావంతో విధులు నిర్వర్తించాలని డిపివో జయసుధ, ఆర్డీవో రాజేంద్ర కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మానవతాసదన్‌లో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు చెందిన గ్రామప్రత్యేక అధికారుల ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులకు గ్రామపంచాయతీ పరిపాలన, ప్రత్యేక అధికారుల విధులు వారి బాధ్యతల పట్ల పలు సూచనలు చేశారు. గ్రామంలో ఎలాంటి సమస్య వచ్చినా పరిష్కరించే విధంగా చొరవ చూపాలని, ప్రజలకు తాగునీరు, విద్యుత్ దీపాలు పరిశుభ్రత ప్రత్యేక దృష్టి కేంద్రీకరించే విధంగా చూడాలన్నారు. అధికారులు కలిసికట్టుగా ఉండి వీధుల పట్ల అంకితభావంతో పనిచేసే గ్రామాలను అభివృద్ధి చేసే విధంగా చర్యలు చేపట్టాలని వారన్నారు. ఎప్పుడైనా ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వచ్చి పరిష్కరించే విధంగా చూసుకోవాలని వివరించారు. కార్యక్రమంలో నిజామాబాద్ డివిజన్‌లోని తహసీల్దార్లు వెంకట్రావు, రాజేందర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు టివిఎస్ గోపి బాబు, రాములు నాయక్, డీఎల్‌పీవో నాగరాజ్, ఎంపీవోలు శ్రీనివాస్‌గౌడ్, ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

బోధన్ రూరల్ సీఐగా నరేష్ బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-బోధన్

బోధన్ రూరల్ సిఐగా నరేష్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం నుంచి బోధన్ రూరల్ సిఐగా బదిలీపై వచ్చినట్లు ఆయన తెలిపారు. గతంలో బోధన్ రూరల్ సీఐగా పనిచేసిన శ్రీనివాసరాజు నిజామాబాద్ నగరానికి బదిలీపై వెళ్లారు. బోధన్ నియోజకవర్గంలో శాంతి భద్రతల పరిరక్షణకు పాటుపడతానని సిఐ నరేష్ తెలిపారు.

ఓవర్‌లోడ్, అతివేగం

- ఇది టిప్పర్ వాహనాల తీరు
- పట్టించుకోని ప్రభుత్వ అధికారులు





ప్రైవేటు స్కూల్ బస్సును ఢీకొన్న టిప్పర్

నవతెలంగాణ-మోపాల్

మోపాల్ మండల కేంద్రంలో గల రైతు వేదిక వెనుక భాగంలో నుంచి దాదాపు నెల రోజుల నుంచి మొరం తవ్వకాలు చేపడుతున్నారు. అయితే మొరం తరలించే సమయంలో టిప్పర్లు ఓవర్‌లోడ్‌తో పాటు అతివేగంగా డ్రైవింగ్ చేస్తున్నారు. సోమవారం ఉదయం ఓ ప్రైవేట్ స్కూల్ బస్సును మొరం తరలిస్తున్న ఓ టిప్పర్ ఢీ కొట్టింది. ప్రమాదవశాత్తు ఎవరికి ఎటువంటి అపాయం జరగలేదు. ఒకవేళ ఏదైనా జరిగి ఉంటే దాదాపు అందులో ఉన్న 40 మంది పిల్లల పరిస్థితి ఏమయ్యేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. మైనింగ్ వ్యవస్థ ప్రభుత్వ ఆదాయంలో కీలకం. కానీ.. ప్రజల ప్రాణాల కంటే ఎక్కువ కాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అడ్డూఅదుపు లేకుండా మైనింగ్ శాఖ పర్మిషన్ ఇస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతోందని ప్రజలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. అధికారులు పెద్ద మొత్తంలో ప్రమాదం జరిగినప్పుడు మాత్రమే తనిఖీలు నిర్వహిస్తారు. ముందు జాగ్రత్తగా ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం, ముఖ్యంగా రెవెన్యూ, మైనింగ్ అలాగే రోడ్డు రవాణా సంస్థ అధికారులు స్పందించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాలని, టిప్పర్ల వేగాన్ని తగ్గించాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్లు గుంతలమయం

- ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు



గుంతలమయం అయిన రోడ్డు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని తాడ్‌బిలోలి, బోర్గం గ్రామాల మధ్య రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. బోధన్ ప్రాంతం నుంచి బాసర వెళ్లడానికి భక్తుల సంఖ్య ఈమధ్య గణనీయంగా పెరగడంతోపాటు, రోడ్డు విస్తరణలో భాగంగా పెద్ద పెద్ద మొరం టిప్పర్లు ఈ రోడ్డు గుండా వెళ్తూ ఉండడంతో గుంతలు కాస్త పెరిగి ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి గుంతలను పూడ్చాలని, రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

గ్రామాల స్థితిగతులపై అవగాహన కలిగి ఉండాలి

- ప్రత్యేకాధికారులతో ఆర్డీఓ రాజాగౌడ్



మాట్లాడుతున్న ఆర్డీవో రాజాగౌడ్

నవతెలంగాణ-బోధన్

గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులుగా నియమితులైన ఆ గ్రామ ప్రత్యేక అధికారులు ఆయా గ్రామాల స్థితిగతులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని బోధన్ ఆర్డీవో రాజాగౌడ్ అన్నారు. సోమవారం బోధన్ మండల పరిషత్ కార్యాలయంలో డివిజన్ స్థాయి గ్రామ ప్రత్యేక అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలలో జనం గ్రామ సమస్యలపై ఎక్కువగా ప్రశ్నించేవారు ఉంటారని వారి ప్రశ్నలకు నిదానంగా సమాధానం చెప్పాలని సూచించారు. అలాగే ప్రజలతోపాటు, పలు రాజకీయాలకు చెందిన పార్టీల నాయకులు ఉంటారని వారందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు పోవాలన్నారు. గ్రామాలలో ప్రభుత్వ ఆస్తులను పరిశీలించాలని, వాటి స్థితిగతులను తెలుసుకోవాలని సూచించారు. తొలిసారిగా గ్రామాల పాలనకు అధికారులు వెళుతున్నందున అన్ని విషయాలపై సంపూర్ణ సమాచారం తెలుసుకోవాలని పేర్కొన్నారు. పరిపాలనపై అవగాహన కలిగి ఉండాలన్నారు. రాజకీయ పార్టీల పాలనకు, అధికారుల పాలనకు ప్రజలకు స్పష్టమైన మార్పు కనపడాలని అన్నారు. ప్రత్యేక అధికారులుగా జనంలో వెళ్లడం సవాలుతో కూడుకున్నదని ఎలాంటి ఇబ్బందులు ఉన్నా పైస్థాయి అధికారులతో సంప్రదించాలన్నారు. గ్రామీణ ప్రాంత పరిస్థితులను అర్థం చేసుకొని పనిచేయాలని సూచించారు. గ్రామాలలో ఎలాంటి సమస్యలున్నాయో, ఏ అవసరాలున్నాయో, గ్రామాల ఆర్థిక పరిస్థితులు, ఏయే సామాజిక వర్గాల స్థితిగతులు, గ్రామ పంచాయతీ పనులపై తెలిసి ఉండాలన్నారు. గ్రామాలలో అత్యవసరంగా చేపట్టవలసిన తాగునీటి సౌకర్యం, పారిశుధ్యం సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏదో నామమాత్రంగా కాకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలయ్యేలా కృషి చేయాలని, ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవద్దన్నారు. గ్రామాలలోని ప్రతి వీధులు తిరిగి లోటుపాట్లను తెలుసుకోవాలని, ముఖ్యంగా పారిశుధ్యంపై దృష్టి సారించాలన్నారు. ఈనెల ఏడవ తేదీ నుంచి 15వ తేదీ వరకు నిర్వహించే పారిశుధ్య వారోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలని, గ్రామస్తులను భాగస్వామ్యం చేయాలని, ఉత్తమ సేవలు అందించిన వారికి జిల్లా స్థాయిలో అవార్డు అందిస్తారని కావున మీకు కేటాయించిన గ్రామాన్ని సమస్యల రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. సమావేశంలో డీఎల్పీఓ గౌసొద్దిన్, ఎడపల్లి ఎంపీడీవో గోపాలకృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ మున్నీ నాయక్, ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

మెస్‌బిల్లుల పేరిట విద్యార్థులపై అదనపు భారం మోపొద్దు

- తరగతుల బహిష్కరణ.. ముట్టడి



నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలోని హాస్టల్‌లో అవినీతి మెస్‌బిల్లుల పేరిట విద్యార్థులపై అదనపు భారం మోపుతున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తరగతులు బహిష్కరిస్తూ స్వచ్ఛందంగా రిజిస్ట్రార్ కార్యాలయాన్ని విద్యార్థులు సోమవారం ముట్టడించారు. కోవిడ్ తర్వాత పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీల అపోహతో విద్యార్థులపైన అధిక భారం మోపుతూ అవినీతి బట్టబయలైందని అన్నారు. చదువు అనంతరం ఒక్కొక్క విద్యార్థిపైన సర్టిఫికెట్లు తీసుకునే సమయంలో వేలకు వేలు కట్టిస్తూ విద్యార్థుల రక్తాన్ని తాగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అవినీతి జరిగిన మెస్ బిల్లులను తక్షణమే మాఫీ చేసి విద్యార్థులపై భారం పడకుండా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే విద్యార్థులకు న్యాయం జరిగేంతవరకు పోరాటాలు ఆపబోమని హెచ్చరించారు. కార్యక్రమంలో విద్యార్థులు సాయిపవన్, కొమిర శ్రీశైలం, రాచకొండ విఘ్నేష్, అల్లూర్ రాజేందర్, నిరంజన్, బానొత్ సాగర్‌నాయక్, విజయకుమార్, శివకుమార్, రమ్య, పావని, గీత, హరిత, పవిత్ర, రవి తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా ఆవిష్కరణలు ఉండాలి

- జిల్లా సైన్స్ అధికారి గంగా కిషన్



మాట్లాడుతున్న సైన్స్ అధికారి కిషన్

నవతెలంగాణ-బోధన్

విద్యార్థులు తాము రూపొందించిన ప్రాజెక్టులు భవిష్యత్ తరాల కోసం ఉపయోగపడేలా ఉండాలని జిల్లా సైన్స్ అధికారి గంగా కిషన్ అన్నారు. సోమవారం బోధన్ పట్టణంలోని విజయసాయి హైస్కూల్లో అటల్ టింకరింగ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను పరిశీలించి ఆయన మాట్లాడారు. నేటి కాలంలో మన చేతుల ద్వారా మనమే నష్టపోయే విధంగా పరిస్థితులు తెచ్చుకున్నామని అన్నారు. అలాంటి పరిస్థితులు భవిష్యత్ తరాలకు రాకుండా విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టుల ద్వారా చెప్పాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణ కాపాడే విధంగా ఆవిష్కరణలు రూపొందిస్తే అవి భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా చేసిన వారమవుతామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం వారి తల్లిదండ్రులు ఎన్నో అవకాశాలు అందిస్తారని వాటిని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని, అంతేకానీ వాటిని దుర్వినియోగం చేసి జీవితాలను పాడు చేసుకోవద్దని హితవు పలికారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు ఆలోచింపజేశాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణమోహన్, ఐఆర్ చక్రవర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బయోటెక్నాలజీ విభాగంలో మహమ్మద్ ఫారుక్ పీహెచ్‌డీ పట్టా ప్రదానం



పీహెచ్‌డీ పట్టా అందజేత

నవతెలంగాణ-డిచ్‌పల్లి

కామారెడ్డి జిల్లాలోని లింగంపేట్ గ్రామానికి చెందిన మహమ్మద్ ఫారుక్‌కు సోమవారం తెలంగాణ యూనివర్సిటీలో పిహెచ్‌డి పట్టాను ప్రదానం చేశారు. యూనివర్సిటీలోని బయో టెక్నాలజీ విభాగానికి చెందిన పరిశోధనా విద్యార్థి మహమ్మద్ ఫరూక్ "ఇంప్రూవింగ్ సాల్ట్ టలారెన్స్ అండ్ డెవలప్మెంట్ ఆఫ్ ఇన్ విట్రో జనరేషన్ ప్రోటోకల్స్ ఫర్ జెర్బెరా జమ్మి సోని' అనే అంశంపై ప్రొఫెసర్ ప్రవీణ్ మామిడాల పర్యవేక్షణలో నిర్వహించిన ఈ పరిశోధనలో ఫైనల్ వైవాను సోమవారం నిర్వహించారు. ఎక్స్టర్నల్ ఎగ్జామినర్‌గా హాజరైన జేఎన్టీయూ, ప్రొఫెసర్ అర్చన గిరి పరిశోధన సమాచారాన్ని క్రమపద్ధతిని పరిశీలించి, పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టి సంతృప్తి పొందిన అనంతరం పీహెచ్డీ పట్టాకు సిఫారసు చేశారు. ఈ సందర్భంగా పీహెచ్డీ పట్టా పొందిన మహమ్మద్ ఫారుక్ మాట్లాడుతూ జర్బేరా అనే ఉద్యానవన మొక్కలు అధిక లవణాల వల్ల కలిగే దుష్ప్రభావాలను తగ్గించి అధిక ఉత్పాదకత కలిగిన మొక్కలను తక్కువ సమయంలో విత్తనాలు అవసరం లేకుండా ప్రయోగశాలలో కృత్రిమంగా సృష్టించడంలో ఈ పరిశోధనలు విజయవంతమైనట్లు ఆయన తన సిద్ధాంత గ్రంథంలో వివరించారు. కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ బయోటెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ జవేరియా ఉజ్మ, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ ప్రవీణ్ మామిడాల, ప్రిన్సిపాల్, డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ సైన్స్ ప్రొఫెసర్ ఆరతి ఇతర అధ్యాపకులు డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ మహేందర్, పరిశోధక విద్యార్థులు అబ్దుల్ భారీ పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై చార్జిషీట్ ప్రకటిద్దాం

- భారత కార్మిక సంఘాల సమైక్య



మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్

కేంద్రంలో ఉన్న బిజెపి, కార్పొరేట్, మతతత్వ విధానాలను ప్రతిఘటిద్దామని, మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై చార్జిషీట్ ప్రకటిద్దామని ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16వ తేదీన బంద్ చేపట్టాలని నాయకులు పిలుపునిచ్చారు. భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో పట్టణంలోని సిపిఐఎంఎల్ ప్రజాపంథా కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ ఎం.ముత్తన్న, ప్రజాపంథా పార్టీ మాస్ లైన్ సబ్ కార్యదర్శి బి.కిషన్ మాట్లాడుతూ.. కేంద్ర బిజెపి కార్పొరేట్ మత్తుతో విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలని కేంద్రప్రభుత్వ వైఫల్యాలను ప్రకటిస్తూ లక్షలాది కుటుంబాల ఇంటింటికి ప్రచారం చేయాలని తెలిపారు. 2024 ఫిబ్రవరి 16 కార్మికుల సమ్మె గ్రామీణ భారత్‌బంద్ నిర్వహించాలని జాయింట్ ప్లాట్‌ఫారం ఆఫ్ ట్రేడ్ యూనియన్, ఉద్యోగ సంఘాలు, అఖిల భారత ఫెడరేషన్ సంఘాలు నిర్ణయం తీసుకున్నాయని, తెలంగాణ రాష్ట్ర కార్మికులు, గ్రామీణబంద్‌ను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారానికి వచ్చే పది సంవత్సరాలు పూర్తయిందని, అయినా రైతాంగ కార్మిక ప్రజల సమస్యలను పరిష్కరించలేదన్నారు. ఈ నెల 16వ తేదీన దేశవ్యాప్త బంద్‌ను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సహాయ గుండారం సాయిరెడ్డి, బి.రవి, అబ్జాల్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిందితుడిని పట్టుకున్న పోలీసులు

- నాలుగు తులాల బంగారు స్వాధీనం



మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్

నవతెలంగాణ-భీంగల్

మండలంలోని సుదర్శన్‌నగర్ తండాలో దొంగతనానికి పాల్పడి నాలుగు తులాల బంగారం దొంగలించిన భీంగల్ పట్టణంలోని బాపూజీ నగర్ కాలానికి చెందిన సద్దాంను పట్టుకున్నట్లు భీంగల్ సిఐ నాగపురి శ్రీనివాస్ తెలిపారు. సోమవారం భీంగల్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ వివరాలు వెల్లడించారు. గ్యాస్ స్టవ్‌లు, బీరువాలను ఇంటింటికి వెళ్లి రిపేరు చేసే షేక్ సద్దాం ఆదివారం సుదర్శన్‌నగర్ తండాలోని ఎల్లవ్వ ఇంటిలోని బీరువాను రిపేరు చేసి అందులో గల నాలుగు తులాల బంగారాన్ని దొంగలించి అక్కడి నుంచి వెళ్ళిపోయాడు. ఈ విషయాన్ని ఆలస్యంగా గమనించిన బాధితురాలు తన కొడుకు పోషన్నతో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఆమె అందించిన నిందితుని ఆనవాళ్ళతో రంగంలోకి దిగిన పోలీసులు గాలింపు చేపట్టగా పట్టణ కేంద్రంలో పోలీసులను చూసి పారిపోతున్న నిందితున్ని పట్టుకొని విచారించారు. దీంతో ఆ వ్యక్తి దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడు. నిందితుని నుంచి నాలుగు తులాల బంగారం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసుకుని రిమాండ్‌కు తరలించారు. గ్రామాలలో అపరిచిత వ్యక్తులు కనబడితే పోలీసులకు సమాచారం అందించాలని సీఐ తెలిపారు. ఇందుకు 100 కాల్‌కు ఫోన్ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ హరిబాబు సిబ్బంది ఉన్నారు.

భారత్ బంద్ పోస్టర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ నిజామాబాద్ (ఐఎఫ్టియు) జిల్లా ప్రధాన కార్యదర్శి జే.పీ.గంగాధర్ ఆధ్వర్యంలో దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ పోస్టర్లను మండలంలోని మెంట్రాజ్‌పల్లిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులకు కనీస వేతనం రూ.26వేలుగా నిర్ణయించాలన్నారు. నాలుగు లేబర్ కోడ్లను, ఎన్ఐపి చట్టం, విద్యుత్ సవరణ బిల్లులను రద్దు చేయాలని, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ విధానం రద్దు చేసి ఉద్యోగ కార్మికుల్ని పర్మినెంట్ చేయాలని అన్నారు. కాలపరిమితి ముగిసిన అన్ని షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ల కనీస వేతనాల జీవోలను వెంటనే సవరించాలని, 2021లో విడుదల చేసిన ఐదు కనీస వేతనాల జీవోలను వెంటనే గెజిట్ చేసి అమలు చేయాలని, కనీస పెన్షన్ రూపాయలు పదివేలకు పెంచాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల ఆహార వస్తువులపై జీఎస్టిని తొలగించాలన్నారు. ఈ నెల 16వ తేదీన ఈ డిమాండ్స్ నెరవేర్చాలని ఒక్క రోజు నిరసనగా దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్‌బంద్‌లో ప్రతి ఒక్క రంగంలో పనిచేస్తున్న కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో సహాయ కార్యదర్శి సుప్రియ, కార్మికులు ప్రమీల, సావిత్రి, అరుణ, రాంబాయి, వీరలక్ష్మి, రమ్య తదితరులు పాల్గొన్నారు.

పార్టీ అభివృద్ధి కోసం పనిచేయాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ


ఎన్నికైన కమిటీ

పార్టీ అభివృద్ధి కోసం పనిచేయాలని అర్బన్ ఇంచార్జ్ వినోద్ కుమార్ అన్నారు. టిడిపి నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో నిజామాబాద్ అర్బన్ ఇంఛార్జి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో అర్బన్ కమిటీలో అర్బన్ అధ్యక్షుడిగా చెరుకు గంగాధర్, జనరల్ సెక్రెటరీ అశోక్, రాములు లను ఎన్నుకోని, అనుబంధ సంఘాల కమిటీలు వేశారు. నూతన కమిటీలతో ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం అర్బన్ ఇంచార్జ్ వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రమశిక్షణగా మెలగాలని, పార్టీలో ఏలాంటి కలహాలు తేవద్దని ప్రతి ఒక్కరూ పార్టీ అభివృద్ధి కొరకు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గోడ ప్రతుల ఆవిష్కరణ

నవతెలంగాణ-ఎడపల్లి



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 16న సమ్మె చేపట్టనున్న నేపథ్యంలో ఆసమ్మె గోడప్రతులను సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు జంగం గంగాధర్ మాట్లాడుతూ.. ఈ సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పద్మ, సిఐటియు వర్కింగ్ ప్రెసిడెంట్ కె.రాజు, మండల కార్యదర్శి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యం ఎంచుకొని ప్రయత్నించాలి

- గతాన్ని గుర్తుచేసుకుంటూ, వర్తమానంలో సరిదిద్దుకుంటూ భవిష్యత్‌పై ఆలోచనలు చేయాలి
- విద్యార్థులతో ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-సదాశివనగర్


కల్చరల్ ఫెస్ట్‌లో పాల్గొన్న కలెక్టర్, ఎమ్మెల్యే, గురుకుల కళాశాల అధ్యాపకులు


హాజరైన విద్యార్థులు, తల్లిదండ్రులు

ప్రతి వ్యక్తి గతాన్ని గుర్తుచేసుకుంటూ వర్తమానంలో సరిదిద్దుకుంటూ భవిష్యత్తు గురించి ఆలోచించి నిర్ణయాలు తీసుకున్నప్పుడే ఉన్నతస్థాయికి చేరుకోగలుగుతారని, ఆ స్థాయిలో విద్యార్థులు రాణించాలని కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి విద్యార్థినులకు సూచించారు. సోమవారం సదాశివనగర్ మండలం మార్కల్‌లోని సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన రెండు రోజుల రాష్ట్ర స్థాయి వైబ్రేషన్ ప్రోగ్రాం (కల్చరల్ పెస్ట్) లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులలో దాగిఉన్న ప్రతిభ, నైపుణ్యాలను వెలికితీసి వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించడం కోసం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గురుకులాల ప్రధానాచార్యులు, విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో పేరుకు ఉన్న విలువ డబ్బుకు రాదని, ప్రజలు గుర్తించినప్పుడే మనకు విలువ ఉంటుందని ఆ దిశగా సమాజ సేవకు పాటుపడాలని హితవు పలికారు. సమాజంలో మన ఎదుగుదలకు ప్రోత్సహించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రభుత్వాన్నీ ప్రతి రోజు మననం చేస్తుకుంటూ మన వంతు సాయం చేయాలని అన్నారు. గురుకులాలలో చదువుకొని ఉన్నత స్థాయిలో ఉన్న ప్రతి ఒక్కరు మూలలను మరిచిపోవద్దని సమాజానికి తమవంతు సాయం చేయాలని అన్నారు. పేద విద్యార్థులు భవిష్యత్తు నిర్మాణం కోసం గురుకులాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, కానీ అన్ని సీట్లు భర్తీ కాకపోవడం బాధాకరమని వచ్చే విద్యాసంవత్సరంలో అన్ని సీట్లు భర్తీ అయ్యేలా అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని సూచించారు.

అనంతరం కలెక్టర్ జితేశ్ వి పాటిల్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని బాలికలు చదువులో రాణించాలని సూచించారు. బాలికలు ఇష్టపడి చదివి ఉన్నత స్థాయి ఉద్యోగాలు పొందాలని, చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో రాణించాలని అన్నారు. తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్నందున, వారికి నచ్చిన రంగాన్ని ఎంచుకొని జీవితంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. పట్టుదల ఉంటే కానిదేది లేదని ప్రణాళిక బద్దంగా చదివి సమాజంలో మంచి గుర్తింపు ఉన్న ఉద్యోగాన్ని పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపా ల్ రాధిక, వివిధ గురుకులాల ప్రధానాచర్యులు తదితరులు పాల్గొన్నారు.

బోధన పరికరాలతో గుణాత్మక విద్య

నవతెలంగాణ-ఆర్మూర్(వేల్పూర్)

విద్యార్థులకు బోధన పరికరాలు వాడడం ద్వారా గుణాత్మక విద్యను అందించవచ్చునని వేల్పూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజన్న అన్నారు. ఉన్నత పాఠశాల ఆవరణంలో సోమవారం జరిగిన ప్రాథమిక ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్థిగా ఉండాలని తెలిపారు. మండల రిసోర్స్ పర్సన్ అంకం నరేష్, సయ్యద్ బాషీద్ మాట్లాడుతూ.. పాఠశాలల్లో తొలిమెట్టు కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేయాలని అన్నారు. తొలి మెట్టు కార్యక్రమానికి సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ప్రాథమిక స్థాయి బోధన పరికరాలు తయారుచేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రం తనిఖీ


అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న జెడ్పీటీసీ

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో గల అంగన్‌వాడీ సెంటర్‌ను సోమవారం జెడ్పిటిసి సభ్యుడు మనోహర్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిల్లలతో ముచ్చటించారు. అంగన్వాడి సెంటర్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని టీచర్ తులసిని అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టికాహారం అందజేయాలని సూచించారు.

గౌడ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న గౌడ్‌లు

నవతెలంగాణ-మద్నూర్

2024 నూతన సంవత్సర గౌడ సంఘం క్యాలెండర్ ను మద్నూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ గౌడ కులస్తులు గోపి, అనిల్, నాందేవ్, నాగేష్, కృష్ణ, గోవింద్, తుకారాం, విట్టల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మానసిక రోగులకు పరీక్షలు


పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

నవతెలంగాణ-సదాశివనగర్

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం మానసిక రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు. ప్రతి మానసిక రోగికి పరీక్షలు చేసి మందులు అందజేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో మానసిక వైద్య నిపుణులు డాక్టర్ జి.రమణ , సైకియాట్రిక్ సోషల్ వర్కర్ డాక్టర్ వి.రాహుల్ కుమార్ ఆశవర్కర్ లు తదితరులు పాల్గొన్నారు.

ఈవ్ టీజింగ్ చేస్తే సమాచారమివ్వండి

- బాలికల ఉన్నత పాఠశాలలో షీటీం ఆధ్వర్యంలో అవగాహన

నవతెలంగాణ-ఆర్మూర్

ఈవ్ టీజింగ్ చేస్తే షీటీంకు సమాచారం ఇవ్వాల నీ ఎవరైనా మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, ఈవ్ టీజింగ్ చేసిన షీ టీంకు సమాచారం ఇవ్వాలని సబ్ డివిజన్ షీ టీం కానిస్టేబుళ్ళు, విగ్నేష్, సుమతి అన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల యందు సోమవారం సైబర్ క్రైమ్ గురించి విద్యార్థినిలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినిలు, ఉద్యోగినిలు, మహిళలు ఈవ్‌టీజింగ్, వేధింపులకు గురైతే పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన షీ టీంకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన మహిళలు, విద్యార్థినిల పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

ఈవ్ టీజింగ్‌కు గురయ్యేవారు భయపడకుండా సమాచారం ఇస్తే రక్షణ కల్పిస్తామన్నారు. షీ టీం నెంబర్ 8712659795కు, డయల్ 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. క్యూ ఆర్ కోడ్ ద్వారా షీ టీం వారికి ఫిర్యాదు చేసే విధానాన్ని మహిళలకు వివరించారు. ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న షీటీమ్ సిబ్బంది

మైనర్‌లు బైక్ నడిపితే తల్లిదండ్రులకు శిక్ష

- రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్


రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో గల సిద్ధార్థ జూనియర్ కళాశాల విద్యార్థులకు సోమవారం ఎస్సై రాజు ఏఎంవిఐ విక్రమ్ రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మైనర్‌లు వాహనాలు నడపొద్దని, ఒక వేళ నడిపితే బైక్ ఇచ్చిన వారిపై, వారి తల్లిదండ్రులపై చర్యలు ఉంటాయని తెలిపారు. బైక్ నడిపే సమయంలో హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపొద్దని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాలకు గురికాకుండా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో సిద్ధార్థ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మన్మోహన్. తోపాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

వేసవిలో నీటి ఎద్దడి రానీయొద్దు

- మున్సిపల్ అధికారులను ఆదేశించిన కామారెడ్డి ఎమ్మెల్యే

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కేవీఆర్ సోమవారం మున్సిపల్ అధికారులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ పట్టణ ప్రణాళిక, రాబోయే ఎండ కాలంలో నీటి సమస్య రాకుండా చూడటం, శానిటరీ, వంటి అంశాలపై మున్సిపల్ అధికారులు చింత శుద్ధితో పనిచేసే ఎలాంటి సమస్య లేకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ దేవేందర్, మునిసిపల్ వివిధ కేటగిరీలకు చెందిన అధికారులు తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే

మున్సిపల్ చైర్‌పర్సన్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన పండిత్ వినీత పవన్

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో అవిశ్వాసం వీగిపోవడం వల్ల యధావిధిగా మున్సిపల్ చైర్‌పర్సన్‌గా పండిత్ వినీత పవన్ సోమవారం బాధ్యతలను స్వీకరించారు. కార్యాలయానికి రాకముందు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి విజయ సంకేతం తెలిపారు. పాత బస్టాండ్ వద్ద టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు పండిత్ ప్రేమ్, ఎస్సార్ రమేష్, కౌన్సిలర్లు పొద్దుటూరి మురళీధర్ రెడ్డి, కొంతం మంజుల మురళి, మీనా చందు, తాటి హనుమాన్లు, లింగంపల్లి భాగ్య తదితరులు పాల్గొన్నారు.


బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ చైర్‌పర్సన్‌కు సన్మానం

మమ్మురంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు


తనిఖీలు చేపడుతున్న పోలీసులు

నవతెలంగాణ-బాల్కొండ

మండల పరిధిలో సోమవారం మండల కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్, వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలలో పలు కేసులు నమోదు చేశారు. అలాగే వాహనాలను పరిశీలించారు. సరైన పత్రాలు లేని వాహన దారులకు జరిమానాలు విధించారు. పాత పెండింగ్ చాలాన్లను ఆన్‌లైన్‌లో పరిశీలించారు. ఈ తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ జయవంతరావు, కానిస్టేబుల్స్ సతీష్, సాయికుమార్, సుమన్, పాల్గొన్నారు.

బాలుడి కిడ్నాప్


మాయమాటలు చెప్పి బాలుడిని బైక్‌పై తీసుకెళ్తున్న మహిళ, వ్యక్తి


తప్పిపోయిన బాలుడు (ఫైల్)

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

నిజామాబాద్ కంఠేశ్వర్ బైపాస్ రోడ్డు చౌరస్తాలో కల్లుబట్టి దగ్గర ఓ బాలుడు కిడ్నాప్‌కు గురైనట్టు పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళ్ళగా.. ఆదివారం మధ్యాహ్నం కోర్టు చౌరస్తా ప్రాంతంలో నిర్మల్‌కు చెందిన బిక్షాటన చేసే ఓ మహిళతో గుర్తుతెలియని ఓ వ్యక్తితో పాటు మరో మహిళ స్నేహం ఏర్పరచుకున్నారు. ఆమెను బైపాస్‌లోని కల్లుబట్టిలో కల్లు తాగించారు. రాత్రి సుమారు 8:30 గంటల సమయంలో రిలయన్స్ బైపాస్ చౌరస్తా వద్ద బిక్షాటన చేసే మహిళ కొడుకైన ఏడాదిన్నర గల గణేష్ అనే బాలుడిని తీసుకొని బైక్‌పై పారిపోయారు. కాగా ఆ బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు., పైన ఫోటోలోని ముందు ఉన్న ఇద్దరు అనుమానిత వ్యక్తులు ఎక్కడైనా కనిపిస్తే వెంటనే నిజామాబాద్ రూరల్ పోలీసులకు 8713659849, 8712659847 నెంబర్ల ద్వారా సమాచారం ఇవ్వాలని సూచించారు.

9న పిడిఎస్ బియ్యం వేలంపాట

నవతెలంగాణ-రెంజల్

మండలంలో అక్రమంగా పిడిఎస్ బియ్యంను తరలిస్తుండగా వాటిని స్వాధీనం చేసుకొని జిల్లా కలెక్టర్ నిజామాబాద్ వారి ఆదేశానుసారం ఈనెల తొమ్మిదిన వేలంపాట నిర్వహించనున్నట్లు తహసీల్దార్ టి.రామచందర్ పేర్కొన్నారు. 9న తహసీల్దార్ కార్యాలయంలో 11:30 సమయంలో వేలంపాట జరుగుతుందని తెలిపారు. వేలంపాటలో పాల్గొనేవారు రూ.25వేల నగదు డిపాజిట్ చేయవలసి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం స్వాధీనం చేసుకున్న బియ్యం వాసవి రైస్‌మిల్లుల్లో డంపు చేసినట్టు వివరించారు. ఆసక్తి కలవారు ఈ వేలంపాటలో పాల్గొనాలని కోరారు.

ఉరేసుకుని మహిళ ఆత్మహత్య

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని నీలా గ్రామానికి చెందిన బోనగిరి జ్యోతి (35) జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకొందని రెంజల్ ఎస్ఐ ఉదయకుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. జ్యోతికి తన భర్తతో విడాకులైంది. అప్పటి నుంచి పుట్టింటి వద్దే ఉంటోంది. గత ఎనిమిది సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతున్న జ్యోతి జీవితంపై విరక్తి చెందిన ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తల్లి బోనగిరి లక్ష్మీ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

చెరువులో దూకి మహిళ ఆత్మహత్య



మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసు అధికారి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని ఉప్లూర్ గ్రామ సమీపంలోని నల్ల చెరువులో దూకి మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మల్లూరి రాజు(50)కు చాలా రోజుల నుంచి మానసిక ఆరోగ్య స్థితి బాగాలేదు. భర్త గంగారం చాలా సంవత్సరాల క్రితమే మృతి చెందాడు. దీంతో ఒంటరిగా జీవిస్తున్న రాజు మానసికంగా కృంగిపోయింది. ఒంటరితనం భరించలేక మనస్థాపానికి గురై ఆదివారం రాత్రి సమయంలో గ్రామ దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సోమవారం విషయం తెలిసిన ఎస్ఐ రాజశేఖర్ ఘటనా స్థలానికి వెళ్లి చెరువులో నుంచి మృతదేహాన్ని బయటకు తీయించి, శవ పంచానామా నిర్వహించి, పోస్టుమార్టం కోసం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి కూతురు సోని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం

- అసమ్మతి కౌన్సిలర్లు



మాట్లాడుతున్న అసమ్మతి కౌన్సిలర్లు

నవతెలంగాణ-ఆర్మూర్

న్యాయస్థానాన్ని ఆశ్రయించి బుద్ధి చెబుతామని అసమ్మతి కౌన్సిలర్లు సోమవారం మున్సిపల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మున్సిపాలిటీ మాజీ చైర్మెన్‌పై పెట్టిన అవిశ్వాసం నెగ్గడం, ఈ అవిశ్వాస తీర్మానానికి కౌన్సిలర్లు అందరూ హాజరై అవిశ్వాసానికి మద్దతు పలికారని దీనిపై ఆర్డిఓ అవిశ్వాసం నెగ్గినట్టు ప్రకటించారని తెలిపారు. ప్రొసీడింగ్స్, మినిట్స్ వాటి వివరాలను కలెక్టర్ ఇచ్చారని వివరించారు. అవిశ్వాసం వీగిపోయింది అంటూ తప్పుడు ప్రకటనలు ఇస్తు, అప్రజాస్వామికంగా అధికారులతో కుమ్మక్కై రిపోర్టులు తారుమారు చేస్తూ, అధికార దుర్వినియోగానికి పాల్పడటం వారి అధికార దాహానికి అధికార అహంకారానికి పరాకాష్ట అని అన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ షేక్ మున్నా, కౌన్సిలర్లు అయ్యప్ప శ్రీనివాస్, ఇట్టేడి నర్సారెడ్డి, ఆకుల రాము, చాలా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.